
షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1St Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
సంపుటి : 3 సంచిక : 55 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 25 ఫిబ్రవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు
VOLUME : 03 ISSUE : 55 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Wednesday 25 February 2026 PAGES : 8 PRICE : 3/-




# కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారు సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 24)

వైకాపా హయాంలో 20 కోట్ల లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని ఆక్షేపించారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'మహాపాపం' పేరిట వైకాపా హయాంలో లడ్డూ కల్తీ జరిగిన తీరును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయన వివరించారు. "రాజకీయ వివాదం ఉండకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిట్ ఏర్పాటు చేశారు. సీబీఐ ఆధ్వర్యంలో విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపించింది. అందుకే ఏకసభ్య కమిటీ వేయాలని నిర్ణయించాం. లడ్డూ వ్యవహారంలో కాకుండా అనేక విషయాల్లో తప్పులు చేశారు. 2019-24 మధ్య 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగించారు. రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగాయి. ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చారు. ఒక పద్ధతి ప్రకారం లాలూచీ పడిన లూటీ అని స్పష్టంగా తేలింది. కల్తీ నెయ్యి అని నిర్ధారణ అయినా రిపోర్టును తొక్కిపెట్టారు. లడ్డూలో జంతుకొవ్వు కలిసిందని నేను సొంతంగా ఏమీ చెప్పలేదు. ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టునే చెప్పా. ఆ భగవంతుడే నాతో చెప్పించాడు" అని చంద్రబాబు అన్నారు.

**అవన్నీ ఈవో, ఛైర్మన్‌కు తెలియకుండా జరుగుతాయా?**

"వారికి అనుగుణంగా నిబంధనలన్నీ సడలించారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధన తొలగించారు. నెయ్యి ఉత్పత్తిలో అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి కుదించారు. రోజుకు 12 టన్నులుగా ఉండాల్సిన వెన్న తయారీ ఎనిమిది టన్నులకు తగ్గించారు. డెయిరీల వార్షిక టర్నోవర్ రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు పరిమితం చేశారు. సాంకేతిక అధ్యయనం, ▶మిగతా 2లో

# నేను ఎంతకాలం ఉంటానో తెలియదు: ట్రంప్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 24)

తనపై జరుగుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంత కాలం ఉంటానో కూడా తెలియట్లేదన్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని.. కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా అమెరికా మాజీ అధ్యక్షులు ▶మిగతా 2లో

# మంత్రి నారా లోకేశ్ పనితీరుపై హైకోర్టు ప్రశంస




(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 24)

ఏపీ మంత్రి నారా లోకేశ్ పని తీరును హైకోర్టు ప్రశంసించింది. కస్తూర్బా పాఠశాలల టీచర్ల జీతం పెంచుతామన్న ప్రకటనను అభినందించింది. పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేస్తామని మంత్రి ప్రకటన చేశారని వ్యాఖ్యానించింది. ▶మిగతా 2లో

# హెరిటేజ్‌పై ఆరోపణలు...

## అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు

- ▶కల్తీ నెయ్యి వ్యవహారంలో హెరిటేజ్‌పై ఆరోపణలను తీవ్రంగా ఖండించిన సీఎం చంద్రబాబు
- ▶అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాల వెల్లడి
- ▶హెరిటేజ్ ప్రభుత్వానికి ఎలాంటి ఉత్పత్తులు సరఫరా చేయలేదని స్పష్టం
- ▶భారతీ సిమెంట్స్‌పై ప్రస్తావన తెచ్చి గత ప్రభుత్వంపై ఎదురుదాడి
- ▶హైందవ ధర్మంపై పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు పూర్తి మద్దతు




(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 24)

అసెంబ్లీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై లఘు చర్చ జరిగింది. తమ కుటుంబ సంస్థ అయిన హెరిటేజ్ ఫుడ్స్‌పై వస్తున్న ఆరోపణలను ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. ఈ వ్యవహారంలో హెరిటేజ్‌ను అప్రతిష్ఠపాలు చేసేందుకు దురుద్దేశ పూర్వకంగా కుట్ర జరుగుతోందని ఆరోపిస్తూ, సభలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాలను వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "హెరిటేజ్ సంస్థ మా కుటుంబ వ్యాపారం. ప్రభుత్వ సహకారం లేకుండా నీతి, నిజాయతీతో నిలబడింది. ఇప్పటివరకు హెరిటేజ్ నుంచి ఒక్క కేజీ నెయ్యిని కూడా ప్రభుత్వ శాఖలు కొనుగోలు చేయలేదు. అయినా వారి పత్రికలో మా సంస్థపై వ్యతిరేక కథనాలు రాశారు. రోజూ 20 లక్షల లీటర్ల పాలు సేకరిస్తూ నిజాయతీగా వ్యాపారం చేస్తున్నాం" అని స్పష్టం చేశారు. నెయ్యి వ్యవహారాన్ని హెరిటేజ్ డెయిరీకి ముడిపెట్టే ప్రయత్నాన్ని ఆయన తప్పుబట్టారు. వివాదానికి కేంద్రంగా ఉన్న పూణేలోని ఇందాపూర్ డెయిరీ గురించి సీఎం వివరణ ఇచ్చారు. "ఇందాపూర్ డెయిరీ అనేది ఒక ప్రసిద్ధ కో-మాన్యుఫ్యాక్చరింగ్ సంస్థ. అది కేవలం హెరిటేజ్‌కు మాత్రమే కాకుండా మదర్ డెయిరీ, బ్రిటానియా, పతంజలి, డిమార్ట్, రిలయన్స్, దొడ్ల, అముల్ వంటి అనేక పెద్ద కంపెనీలకు ఉత్పత్తులను తయారు చేసి సరఫరా చేస్తోంది. అలాంటి సంస్థపై ఆరోపణలు చేస్తూ, ▶మిగతా 2లో

# పులివెందుల చేరుకున్న వైసీపీ అధినేత జగన్

**పులివెందులలో రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన జగన్ భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యల స్వీకరణ**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 24)

రేపు నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొననున్న మాజీ సీఎం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో రెండు రోజుల పర్యటన ప్రారంభించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలు తెలుసుకోవడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతోంది. ఇందులో భాగంగా ఆయన ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారు. ▶మిగతా 2లో

# కార్నీ భారత పర్యటనకు ముందు.. తహవ్వుర్ రాణా పౌరసత్వం రద్దుకు కెనడా చర్యలు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 24)

కెనడా ప్రధాని మార్క్ కార్నీ భారత పర్యటనకు రానున్న నేపథ్యంలో ఆ దేశ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముంబయి ఉగ్రదాడి కేసులో ప్రధాన సూత్రధారి తహవ్వుర్ హుస్సేన్ రాణాకు కెనడాలో ఉన్న పౌరసత్వాన్ని రద్దు చేయడానికి చర్యలు చేపట్టింది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. తహవ్వుర్ ప్రస్తుతం భారత్‌లో ఎన్ఐఏ అధికారుల కస్టడీలో ఉన్న సంగతి తెలిసిందే. 1997లో తహవ్వుర్ కెనడాకు వలస వెళ్లాడు. 2001లో ఇమిగ్రేషన్ ▶మిగతా 2లో

# గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని నేనెప్పుడూ చెప్పలేదు

- ●కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ కల్యాణ్
- ●తిరుమల లడ్డూ నెయ్యి కల్తీకి గత టీటీడీ పాలకమండలే పూర్తి బాధ్యత వహించాలన్న పవన్
- ●నెయ్యిలో పాలు లేవని, రసాయనాలతో తయారు చేశారని సిట్ నివేదిక తేల్చిందని వెల్లడి
- ●తమకు నచ్చిన సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు టెండర్ నిబంధనలు మార్చారని ఆరోపణ
- ●హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు అందరూ ఏకతాటిపై ఖండించాలని పిలుపు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 24)

తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ నిందించలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆనాడు నియమితులైన టీటీడీ పాలకమండలిదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు. అసెంబ్లీలో ఈ అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, దోషులను వెనకేసుకు రాకుండా, చట్ట ప్రకారం ▶మిగతా 2లో

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కాలేజీలు..

**ఖాళీల భర్తీపై మంత్రి లోకేశ్ కీలక ప్రకటన**

**ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీ చేస్తామన్న మంత్రి**

**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను తీర్చిదిద్దుతామని హామీ**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 24)

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉన్న ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీ చేస్తామని, ప్రైవేటు కాలేజీలకు ధీటుగా వాటిని తీర్చిదిద్దుతామని విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇవాళ శాసనమండలిలో అనంతపురం జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల మంజూరుపై సభ్యుడు ఏ. శివరామిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థ బలోపేతానికి కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ఉమ్మడి అనంతపురం జిల్లాలో కొత్తగా 9 ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరు చేసినట్టు చెప్పారు. వీటిలో అన్నింటికీ బోధన సిబ్బంది, 5 కళాశాలలకు బోధనేతర సిబ్బంది పోస్టులను కూడా మంజూరు చేశామని వివరించారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యాశాఖ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని ఆయన విమర్శించారు. "నేను విద్యాశాఖ ▶మిగతా 2లో

# ఉక్రెయిన్‌కు షాకిచ్చిన స్లొవేకియా..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఫిబ్రవరి 24)

ఉక్రెయిన్ విద్యుత్ వ్యవస్థలే లక్ష్యంగా రష్యా భీకర దాడులు చేస్తున్న క్రమంలో.. కీవ్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఉక్రెయిన్‌కు అత్యవసర విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు స్లొవేకియా ప్రకటించింది. రష్యా నుంచి స్లొవేకియాకు సరఫరా అయ్యే చమురును కీవ్ ఆపడమే రెండు దేశాల మధ్య వివాదానికి దారితీసినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌లోని భూభాగం మీదుగా వెళ్లే డ్రుజ్బా పైప్‌లైన్ ద్వారా మధ్య ఐరోపా ప్రాంతానికి రష్యా ముడి చమురు సరఫరా అవుతోంది. అయితే, జనవరి 27 నుంచి స్లొవేకియా, హంగరీకి చమురు సరఫరా నిలిచిపోయింది. రష్యా జరిపిన భీకర డ్రోన్ దాడుల్లో డ్రుజ్బా పైప్‌లైన్ దెబ్బతిందని ఉక్రెయిన్ అధికారులు పేర్కొన్నారు. కానీ, కీవ్ ఉద్దేశపూర్వకంగానే చమురు సప్లయ్‌ను నిలిపివేసిందని స్లొవేకియా ఆరోపించింది. పైప్‌లైన్ బాగానే ఉందని, దాన్ని పరిశీలించేందుకు తమ రాయబారికి ఉక్రెయిన్ అనుమతినివ్వడం లేదని పేర్కొంది. దీనిపై చర్చించేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కీ నిరాకరిస్తున్నారని తెలిపింది. అందుకే ఆ దేశంపై ప్రతీకార ▶మిగతా 2లో

# ఇండో పసిఫిక్‌లో మన పాత్ర కీలకం

- ➢తూర్పు నౌకాదళ ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ సంజయ్‌భల్లా
- ➢'డిఫెన్స్ ప్రొడక్షన్ పవరింగ్ ఇండస్ట్రియల్ గ్రోత్' నివేదికను విడుదల చేస్తున్న తూర్పు
- ➢నౌకాదళ ప్రధానాధికారి (ఎఫ్ఓసీ-ఇన్-సీ ఈస్ట్) వైస్ అడ్మిరల్ సంజయ్‌భల్లా.
- ➢చిత్రంలో రాజీవ్‌సింగ్, కమోడోర్ పి.ఆర్.హరి, జి.సతీష్‌రెడ్డి, కమాండర్ గౌతమ్‌నందా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 24)

విశాఖపట్నం (మధురవాడ, సాగర్‌నగర్), న్యూస్‌టుడే: దేశ భద్రతను సుస్థిరం చేసేందుకు ఇండో పసిఫిక్ ప్రాంతంలో మన శక్తి సామర్థ్యాల ప్రదర్శన ఎంతో ముఖ్యమని తూర్పు నౌకాదళ ప్రధానాధికారి (ఎఫ్ఓసీ-ఇన్-సీ ఈస్ట్) వైస్ అడ్మిరల్ సంజయ్‌భల్లా అన్నారు. సోమవారం విశాఖపట్నంలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'డిఫెన్స్ స్టార్టప్ అండ్ అటానమస్ సిస్టమ్స్ సమిట్'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'స్వదేశీ ఉత్పత్తుల తయారీ.. రక్షణ రంగం ఆధునికీకరణకే కాకుండా దేశ వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తికి సైతం బాటలు వేస్తోంది. సాయుధ దళాలకు అవసరమైన సాంకేతికతను దేశీయంగా తయారు చేసుకోవడానికి ఇది సరైన సమయం. ఈ సదస్సు ద్వారా మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నా. నౌకాదళం అభివృద్ధిలో ఎంఎస్ఎంఈలు కీలకంగా మారాయి. ▶మిగతా 2లో

# ఇరాన్ పై కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు...

**ఆంధ్రులు తిరిగొచ్చేయాలన్న మంత్రి కొండపల్లి**

**ఇరాన్‌లోని ఆంధ్రులు వెంటనే తిరిగి రావాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి**

**అక్కడ క్షీణిస్తున్న శాంతిభద్రతల పరిస్థితులపై ఆందోళన**

**నిరసన ప్రాంతాలకు దూరంగా ఉండాలన్న మంత్రి శ్రీనివాస్**

**సహాయం కోసం ఏపీఎన్ఆర్టీ ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ ను సంప్రదించాలని విజ్ఞప్తి**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 24)

ఇరాన్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో, అక్కడ నివసిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు తక్షణమే స్వదేశానికి తిరిగి రావాలని ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రవాసాంధ్రుల సాధికార సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇరాన్‌లో మరోసారి ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఏ క్షణమైనా అమెరికా దాడి చేయొచ్చన్న అంచనాలు, ▶మిగతా 2లో

# 2020లో నెయ్యి సేకరణ నిబంధనలను మార్చారు: మంత్రి ఆనం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 24)

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై తొలుత తిరుపతి ఈస్ట్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందని ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. అనంతరం సీనియర్ అధికారులతో



ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటైందని చెప్పారు. ఆ తర్వాత సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో సిట్‌ను పునర్ వ్యవస్థీకరించినట్లు వివరించారు. తిరుమల లడ్డూ కల్తీ అంశంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో మంత్రి మాట్లాడారు. "2014 నుంచి ఈ-టెండర్ల ద్వారా అగ్‌మార్క్ స్పెషల్ ఆవు నెయ్యిని తితిదే సేకరిస్తోంది. కమిటీ సిఫార్సుల ఆధారంగా 2019లో టెండర్ నిబంధనలను బలోపేతం చేశారు. ఆ తర్వాత 2020లో సేకరణ నిబంధనలను మార్చారు. ▶మిగతా 2లో


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
25.02.26 బుధవారం


# కార్య సాధకుడు "కందుల"

## ప్రతిపక్షంలో ధర్నాలు, దీక్షలు, పాదయాత్రలు

ఎమ్మెల్యేగా ఎన్నికై జిల్లా సాధన
వెలుగొండ పూర్తి చేయడమే ఆయన లక్ష్యం
నేడు నూతన జిల్లాలో అడుగిడుతున్న సిఎం చంద్రబాబు
తొలి శిలాఫలకం వేసింది ఆ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు
ప్రాజెక్టు సర్వే నిమిత్తం రూ.6 నుంచి రూ.10 కోట్ల నిధులు విడుదల



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఫిబ్రవరి 24)

పశ్చిమ ప్రాంత అభివృద్ధి కోసం పరితపించాడు....ప్రతిపక్షంలో ఈ ప్రాంత ప్రజల కోసం దీక్షలు, ధర్నాలు, పాదయాత్రలు నిర్వహించారు. అటవీ ప్రాంతం ఎక్కువగా ఉండి తాగు, సాగునీరు లేని పశ్చిమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే కాక మార్కాపురం ప్రాంతం రూపురేఖలు మార్చేందుకు తహతహలాడిన నేత ఆయన...ప్రతిపక్షంలో జిల్లా ఏర్పాటు చేయాలని గగ్గోలు పెట్టారు. వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి పశ్చిమ ప్రాంత ప్రజల కష్టాలు తీర్చాలని 21 రోజుల పాటు సుమారు 150 కిలో మీటర్ల పాదయాత్ర చేసినా అప్పటి పాలకులు ప్రాజెక్టు పై




పూర్తి చేయకుండా చిన్నచూపు చూశారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లా ఏర్పాటుతో పాటు వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని అప్పటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో హామీ ఇప్పించారు. ఆ హామీలలో ఒకటైన మార్కాపురం జిల్లా ఏర్పాటు కార్యరూపం దాల్చింది. మార్కాపురం జిల్లా ఏర్పాటులో ఒడిఒడిగా అడుగులు పడ్డాయి. నాలుగు నియోజకవర్గాలను కలిపి మార్కాపురం జిల్లా ఏర్పాటు కావడం ఎమ్మెల్యే కందుల ఆనందానికి అవధులు లేవు. అసెంబ్లీలో చిత్తశుద్ధితో జిల్లాను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అసెంబ్లీ సాక్షిగా చంద్రన్న మార్కాపురం జిల్లాగా నామకరణం చేయాలని అసెంబ్లీలో గళమెత్తారు. జిల్లా ఏర్పాటు తర్వాత మొదటిసారిగా మార్కాపురం వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఘన స్వాగతం పలికేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈ వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేందుకు మార్చి 5 1996లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తొలి శిలాఫలకం వేసి (తరువాయి 4లో...)

# ఏడేళ్ల ఆశ...ఆపదలో

# ఆపన్నహస్తం

శిశువు ప్రాణాలకు అండగా ఎమ్మెల్యే ఏలూరి
అత్యవసర చికిత్సకు సీఎంఆర్ఎఫ్ రూ.3.02 లక్షలు
మరో రూ.50 వేల స్వంత సహాయం
కుటుంబానికి భరోసాగా నిలిచిన సేవామూర్తి "సాంబన్న"



(షణ్ముఖ వెలుగు, పర్చూరు ప్రతినిధి, ఫిబ్రవరి 24)

ప్రజల కష్టసుఖాల్లో ముందుండే నాయకత్వం అంటే ఏమిటో మరోసారి చాటి చెప్పారు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు. ఆర్థికంగా బలహీనమైన కుటుంబానికి చెందిన చిన్నారి ప్రాణాల కాపాడేందుకు ఆర్థిక స్తోమత లేక దిక్కు దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మానవీయ కోణంలో స్పందించి సేవాభావానికి నిదర్శనంగా నిలిచారు.

**ఏడేళ్ల నిరీక్షణ తర్వాత పుట్టిన పాప...**


**అనుకోని ఆరోగ్య సమస్య....** ఇంకొల్లు మండలం ఇంకొల్లు గ్రామానికి చెందిన షేక్ చాందిని, వైసీపీ వాలంటరీగా సేవలందించిన మహిళ. ఆమె భర్త పటాన్ మహబూబ్ జానీ లారీ డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వివాహమైన ఏడేళ్ల తర్వాత పాపకు జన్మనిచ్చారు. అయితే తల్లి షుగర్ సమస్యతో బాధపడటం వల్ల పాపకు కూడా జన్మనిచ్చిన కొద్ది కాలంలోనే షుగర్ ఎటాక్ వచ్చింది. అలాగే గుండెలో రంధ్రం (హార్ట్ హోల్) ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. తక్షణ కార్పొరేట్ చికిత్స అవసరమని చెప్పడంతో (తరువాయి 5లో...)

# ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 24)

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ శంకుస్థాపన, మార్కాపురం పట్టణంలో జరిగే బహిరంగ సభ కార్యక్రమంలో భాగంగా బుధవారం మార్కాపురం వస్తున్నారు. ఆయన పర్యటనకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తర్లపాడు రోడ్డులోని సాయి బాలాజీ స్కూల్ ఎదురు ఖాళీ స్థలంలో ప్రజా వేదిక, దాని పక్కనే కార్యకర్తల సమావేశానికి మరో వేదిక రెండింటిని సిద్ధం చేశారు. ప్రజావేదిక వద్ద వివిధ ప్రభుత్వశాఖల ప్రగతిని తెలిపేలా స్టాళ్లు ఏర్పాటు చేస్తారు. కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం మార్కాపురం, దోర్నాల పర్యటన సందర్భంగా ఆయన ప్రయాణించే హెలికాప్టర్ మంగళవారం ట్రయల్ రన్ నిర్వహించారు. హెలికాప్టర్ సాయంత్రం 5.10 గంటలకు సాయి బాలాజీ స్కూల్ వద్ద హెలిప్యాడ్ దిగింది. రెండు సార్లు పట్టణంలో చక్కర్లు కొట్టింది. ముఖ్యమంత్రి వచ్చే సమయంలో ప్రజలు హెలిప్యాడ్‌లోకి చొచ్చుకు రాకుండా చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. ప్రత్యేక ఆర్టీసీ బస్సును రప్పించి సీఎం పట్టణంలో ప్రయాణించే మార్గాల్లో (తరువాయి 5లో...)

# హెరిటేజ్‌పై ఆరోపణలు...

## అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు

దానికి హెరిటేజ్‌ను ముడిపెట్టడం దురదృష్టకరం" అని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "భారతీ సిమెంట్స్‌ను ప్రభుత్వ హౌసింగ్ పథకాలు, ఇతర ప్రాజెక్టులలో వినియోగించారు కదా?" అని ప్రశ్నించారు. నేరస్తులు ఏ విధంగా ఇతరులను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తారనడానికి ఇదే పెద్ద ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. రాజమండ్రిలో పాల కల్తీ ఘటనపై చర్చ జరగకుండా మండలిని అడ్డుకున్నారని గుర్తుచేశారు. "తప్పు చేసిన వాళ్లే ఇప్పుడు మమ్మల్ని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. గత పాలకులు చేసిన తప్పులను ముందు ఒప్పుకోవాలి" అని హితవు పలికారు. దేవాలయాల పవిత్రతను దెబ్బతీయవద్దని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. హైందవ ధర్మంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని చంద్రబాబు ప్రకటించారు. ఏ మతానికి చెందిన వారి మనోభావాలను దెబ్బతీసే అధికారం ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కల్తీ ఘటనలపై చర్చించి కఠిన చర్యలు తీసుకుంటుందని, హెరిటేజ్ వంటి సంస్థలు ఎప్పుడూ తప్పుడు పనులు చేయవని భరోసా ఇచ్చారు.

## కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారు: సీఎం చంద్రబాబు

ఫీల్డ్ విజిట్లకు పూర్తిగా మినహాయింపు ఇచ్చారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చారు. పోమిల్ జైన్, విపిన్ జైన్, భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ ప్రధాన సూత్రధారులు. నెయ్యి సరఫరా చేసిన షెల్ కంపెనీలు ఏఆర్ డెయిరీ ఫుడ్స్, శ్రీవైష్ణవి డెయిరీ, మాల్ గంగా మిల్క్ డెయిరీ. భోలే బాబా డెయిరీకి షెల్ కంపెనీలు సహకరించాయి. లంచం డబ్బుతో చిన్నప్పన్న దొరికిపోయారు. కల్తీ నెయ్యి సరఫరాదారులకు చిన్నప్పన్న సహకారం అందించారు. తప్పుడు రిటర్నులతో బురిడీ కొట్టించారు. ల్యాబ్ నివేదిక ఫోర్జరీ చేశారు. ఇన్ని జరిగితే తితిదే బోర్డు ఈవో, ఛైర్మన్‌కు తెలియకుండా జరుగుతాయా? ప్రసాదం తీసుకున్న ప్రతి ఒక్కరూ నాణ్యత తగ్గిందని చెప్పారు" అని సీఎం తెలిపారు.

## నేను ఎంతకాలం ఉంటానో తెలియదు: ట్రంప్

అబ్రహం లింకన్, జాన్ ఎఫ్. కెన్నడీ హత్య ఘటనలను ఉదాహరణగా పేర్కొన్నారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏ మాత్రం వెనక్కి తగ్గబోనన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఓ దుండగుడు ఫ్లోరిడాలోని ట్రంప్ నివాసంలోకి ప్రవేశించాడు. అతడి చేతిలో ఆయుధంతోపాటు ఇంధనం క్యాన్ ఉన్నట్లు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు గుర్తించారు. వాటిని కిందపడేయాలని హెచ్చరించినా ఆ దుండగుడు వినకపోవడంతో భద్రతా సిబ్బంది అతడిని హతమార్చారు. కాగా.. ట్రంప్‌పై గతంలోనూ పలుమార్లు హత్యాయత్నాలు (Assassination attempts) జరిగిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవి భాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్‌తో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తినీ పోలీసులు అరెస్టు చేశారు.

## మంత్రి నారా లోకేశ్ పనితీరుపై హైకోర్టు ప్రశంస

ప్రజా సమస్యలపై మంత్రి లోకేశ్ వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారని తెలిపింది. హాస్టల్ విద్యార్థులను ఎలుకలు కరిచిన ఘటనపై వెంటనే స్పందించారని కితాబిచ్చింది. అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారంటూ హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

## పులివెందుల చేరుకున్న వైసీపీ అధినేత జగన్

ఈ రోజు (మంగళవారం) పులివెందుల చేరుకున్న జగన్‌కు పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన భాకరాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాత్రికి ఆయన అక్కడే బస చేయనున్నారు. పర్యటనలో భాగంగా రేపు (బుధవారం) ఉదయం 9:30 గంటలకు జగన్ వేంపల్లి మండలం నందిపల్లి గ్రామానికి వెళ్తారు. అక్కడ నూతనంగా నిర్మించిన నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం

**మొదటి పేజీ తరువాయి**

పులివెందులకు తిరిగి వచ్చి, మధ్యాహ్నం మరోసారి క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడానికే ఈ పర్యటన చేపట్టారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.

## కార్నీ భారత పర్యటనకు ముందు.. తహవ్వుర్ రాణా పౌరసత్వం రద్దుకు కెనడా చర్యలు

, రెఫ్యూజీస్ అండ్ సిటిజెన్‌షిప్ కెనడా అతడికి కెనడా పౌరసత్వం ఇచ్చింది. అయితే, ఇప్పుడీ పౌరసత్వాన్ని రద్దు చేసేందుకు ఐఆర్‌సీసీ చర్యలు ప్రారంభించింది. దీనికి కారణం అతడిపై ఉన్న ఉగ్ర ఆరోపణలు కాదని.. తప్పుడు పత్రాలతో పౌరసత్వం పొందాడన్న ఆరోపణలతో ఈ చర్యలు చేపట్టామని ఐఆర్‌సీసీ వివరించింది. పౌరసత్వం కోసం రాణా దరఖాస్తు చేసుకున్న సమయంలో తాను టొరంటో నివాసినని పేర్కొన్నాడు. కానీ, ఆ సమయంలో అతడు షికాగోలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై కొన్నేళ్లుగా దర్యాప్తు జరుగుతోంది. ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్నాడన్న ఆరోపణలపై తహవ్వుర్ 2009లో అరెస్టయ్యాడు. అమెరికా జైల్లో శిక్ష అనుభవించిన అతడిని యూఎస్ అధికారులు గతేడాది భారత్‌కు అప్పగించారు.

## ఉక్రెయిన్‌కు షాకిచ్చిన స్లొవేకియా..

చర్యలు చేపట్టామని స్లొవేకియా ప్రధాని రాబర్ట్ ఫికో వెల్లడించారు. ఉక్రెయిన్‌కు అత్యవసర విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. రష్యా చమురు సరఫరాను కీవ్ పునరుద్ధరించే వరకు ఈ చర్యలు కొనసాగుతాయన్నారు. చమురు సరఫరా తిరిగి ప్రారంభం కాకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఫికో బెదిరించారు. ఈయూలో సభ్యత్వం కోసం కీవ్ చేస్తోన్న ప్రయత్నాలకు మద్దతివ్వడం మానేస్తామని హెచ్చరించారు. ఐరోపా సమాఖ్యకు చెందిన స్లొవేకియా, హంగరీ రష్యా అనుకూల దేశాలు కావడం గమనార్హం. మరోవైపు, తాజా పరిణామాలపై ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి స్పందించారు. ఆ రెండు దేశాలు సంయమనం పాటించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

## ఇండో పసిఫిక్‌లో మన పాత్ర కీలకం

ప్రస్తుతం మనం వినియోగిస్తున్న చాలా నౌకలు, ఇతర వ్యవస్థల రూపకల్పనలో ఎంఎస్‌ఎంఈలు పాలుపంచుకున్నాయి' అని వివరించారు. ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, ఏపీ ప్రభుత్వ సలహాదారు, జాతీయ భద్రతా మండలి సభ్యుడు డాక్టర్ జి.సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణ రంగ ఉత్పాదక సామర్థ్యాన్ని పెంపొందించడంలో ఏపీ ప్రభుత్వం నైపుణ్యతను వివరించారు. స్టార్టప్‌లు, ఎంఎస్‌ఎంఈలు వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఐసీసీ డైరెక్టర్ జనరల్ రాజీవ్‌సింగ్ మాట్లాడుతూ.. 'ఆత్మనిర్భర్ భారత్' ద్వారా రక్షణ ఉత్పత్తుల తయారీ రంగంలో దేశీయ సామర్థ్యాన్ని పెంచడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం 'డిఫెన్స్ ప్రొడక్షన్ పవరింగ్ ఇండస్ట్రియల్ గ్రోత్' పేరుతో రూపొందించిన నాలెడ్జ్ రిపోర్టును అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్ (జీఆర్‌ఎస్‌ఈ) సీఎండీ, రక్షణ, ఏరోస్పేస్ అండ్ స్పేస్ ఐసీసీ నేషనల్ ఎక్స్‌పర్ట్ కమిటీ విశ్రాంత ఛైర్మన్ కమోడోర్ పి.ఆర్.హరి, రక్షణ, ఏరోస్పేస్ విభాగం ఐసీసీ జాతీయ కమిటీ కో-ఛైర్మన్ కమాండర్ గౌతమ్‌నందా తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ పై కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు...

విద్యార్థుల ఆందోళనలతో పరిస్థితులు మళ్లీ గందరగోళంగా మారాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ లోని భారత పౌరులకు మన దేశ ఎంబసీ ఇప్పటికే అడ్వైజరీ జారీ చేసింది. ఈ క్రమంలో ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పందిస్తూ .. ఇరాన్‌లో ఉంటున్న ఏపీ విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు, ఇతర ప్రవాసులు క్షేమంగా స్వస్థలాలకు చేరుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అక్కడ జరుగుతున్న నిరసనలకు, ప్రదర్శనలకు దూరంగా ఉండాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు. అందుబాటులో ఉన్న ప్రయాణ మార్గాల ద్వారా వీలైనంత త్వరగా భారత్‌కు తిరిగి రావాలని కోరారు. పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అక్కడి భారత రాయబార కార్యాలయంతో, ఏపీ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్‌ఆర్టీ) అధికారులతో టచ్‌లో ఉండాలని మంత్రి శ్రీనివాస్ సూచించారు. ఏదైనా సహాయం అవసరమైతే, ఏపీఎన్‌ఆర్టీ ఏర్పాటు చేసిన 24/7 హెల్ప్‌లైన్ నంబరు 091 8500027678 ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## 2020లో నెయ్యి సేకరణ నిబంధనలను మార్చారు: మంత్రి ఆనం

5 నెలల వ్యవధిలోనే వాటిని సవరించినట్లు తేలింది. నిర్వహణ అనుభవాన్ని 3 ఏళ్ల నుంచి ఏడాదికి.. వార్షిక టర్నోవర్ అవసరాన్ని తగ్గించారు. ఆవు పాల కొవ్వు ఉత్పత్తి ప్రమాణాలను తగ్గించారు. తప్పనిసరి పాల సేకరణ నిబంధనను తొలగించారు. సమగ్ర అధ్యయనం, క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా సడలింపు చేశారు. అనుభవం లేని డెయిరీల ప్రవేశానికి ఇది దోహదపడినట్లు సిట్ గమనించింది. భోలేబాబా, వైష్ణవి సంస్థలతో పాటు ఇతర నిందితుల డెయిరీలు తక్కువ ధరను కోట్ చేయడం ప్రారంభించాయి. భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యంగా పేర్కొన్నప్పటికీ బిడ్డర్ల సంఖ్య గణనీయంగా పెరగలేదు. కొన్ని నిర్దిష్ట సరఫరా దారులకు మాత్రమే అసమానంగా ప్రయోజనం చేకూర్చినట్లు ఈ సడలింపు ద్వారా తెలుస్తోంది"అని ఆనం రామనారాయణరెడ్డి వివరించారు.

## గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని నేనెప్పుడూ చెప్పలేదు

విచారణకు సహకరించాలని సూచించారు. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు ఎన్డీఏ సమావేశంలో నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్డీడీబీ) నివేదికను ప్రస్తావించిన తర్వాతే తనకు పూర్తి వివరాలు తెలిశాయన్నారు.

**పాల చుక్క లేకుండా రసాయనాలతో నెయ్యి**

సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలోని అంశాలను పవన్ కల్యాణ్ సభలో వివరించారు. లడ్డూల కోసం వినియోగించిన 68 లక్షల కిలోల నెయ్యిలో పాల చుక్క కూడా లేదని, పామాయిల్, ప్రమాదకర రసాయనాలతో దాన్ని తయారు చేశారని సిట్ తేల్చి చెప్పిందన్నారు. ఈ కేసులో 36 మందిని నిందితులుగా చేర్చారని, ఇది శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళిక ప్రకారం జరిగిన కుట్రగా సిట్ అభివర్ణించిందని తెలిపారు. 2019-24 మధ్య కాలంలో విక్రయించిన 48 కోట్ల లడ్డూలలో సుమారు 20 కోట్ల లడ్డూలు ఈ నకిలీ నెయ్యితోనే తయారయ్యాయని టీటీడీ రికార్డులు చెబుతున్నాయని, తద్వారా 11 కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూలు కూడా ఈ కల్తీ నెయ్యితో చేసినవేనని ఆయన పేర్కొన్నారు.

**టెండర్ నిబంధనల మార్పుతోనే కుట్ర**

గత ప్రభుత్వ హయాంలో తమకు నచ్చిన సంస్థలకు నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టేందుకే ప్రణాళిక ప్రకారం టెండర్ నిబంధనలను నీరుగార్చారని పవన్ ఆరోపించారు. నెయ్యి సరఫరా చేసే సంస్థకు ఉండాల్సిన కనీస వార్షిక టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారని, రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలన్న నిబంధనను తొలగించారని, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి కుదించారని వివరించారు. ఈ మార్పుల తర్వాత కాంట్రాక్టు దక్కించుకున్న 'బోలే బాబా', 'వైష్ణవి డైరీస్' వంటి సంస్థలకు కనీస అర్హతలు కూడా లేవని సిట్ చార్జిషీట్‌లో పేర్కొన్నట్లు తెలిపారు.

**ఇది హిందూ ధర్మంపై దాడి**

ఈ వ్యవహారంపై తాను స్పందించకపోవడం పట్ల పశ్చాత్తాపంతోనే దీక్ష చేశానని పవన్ గుర్తుచేసుకున్నారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందూ ధర్మంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. "ఇదే ఘటన ఏ ఇతర మతానికి జరిగినా దేశం, ప్రపంచం గగ్గోలు పెట్టేవి. హిందువులు కులాల పేరుతో విడిపోయి ఉండటం వల్లే మన ధర్మంపై దాడులు జరుగుతున్నప్పుడు తీవ్రత ఉండటం లేదు. ఇతర మతాల వారి ఐక్యతను చూసి మనం నేర్చుకోవాలి," అని అన్నారు. తప్పు చేసిన వారిని వెనకేసుకొస్తున్న వారు తిరుమల వెళ్లి ఆ స్వామి కళ్లలోకి ఎలా చూడగలరని ప్రశ్నించారు.

శ్రీకృష్ణదేవరాయులు తన ఆముక్త మాల్యదలో చెప్పిన పద్యాన్ని ఉటంకిస్తూ, దేవుడి సొమ్ముపై ఆశ ఉన్నవారికి ఆలయ అధికారం ఇవ్వరాదని, అలా ఇస్తే రాజ్యమే నాశనమవుతుందని ఆ పద్యం చెబుతోందని, గత ప్రభుత్వంలో సరిగ్గా అదే జరిగిందని పవన్ విమర్శించారు. ఈ పాపానికి పాల్పడిన దోషులు ఎవరైనా వారికి శిక్ష పడాల్సిందేనని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు పార్టీలకు అతీతంగా అందరూ ఏకకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కాలేజీలు..

మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారో, ఏ ఉపాధ్యాయుడు ఎక్కడ పనిచేస్తున్నారో కూడా సరైన డేటా లేదు. ఆ సమాచారాన్ని సేకరించడానికే నాకు 20 నెలల సమయం పట్టింది" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల అభివృద్ధికి తమ ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తోందని మంత్రి తెలిపారు. "ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను తీర్చిదిద్దడంలో ఎలాంటి సందేహం లేదు. ఇందుకు అవసరమైన అధ్యాపకులను నియమిస్తాం. ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తాం. పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ కూడా అందిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు.

అలాగే ఇంటర్మీడియట్ విద్యలో మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రారంభించామని, విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తున్నామని లోకేశ్ పేర్కొన్నారు. జూనియర్ కాలేజీల్లో ఖాళీల భర్తీ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన మండలికి హామీ ఇచ్చారు.

# కార్య సాధకుడు "కందుల"

సర్వే నిమిత్తం సుమారు రూ.6 నుంచి రూ.10 కోట్ల మేర నిధులు కేటాయించారు. ఆ నాటి నుండి ఈ ప్రాజెక్టు పనులు సాగుతూ చివరి దశకు చేరుకున్నాయి. జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజానీకానికి నీరందిస్తామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పలు సమావేశాల్లో స్పష్టం చేశారు. ఆ దిశగానే వేగంగా ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తున్నారు. అనుకున్న సమయానికి ప్రాజెక్టు గనుక పూర్తయితే ప్రాజెక్టు కు రూపకల్పన చేసిన ఆ నాటి ముఖ్యమంత్రి నేడు పూర్తి చేసి 30 ఏళ్ళ తర్వాత తిరిగి తనే ముఖ్యమంత్రి హెూదాలో ప్రారంభించడం జరుగుతుంది. మరి ఆ దిశగా కూటమి అడుగులు వేస్తుందని ఈ ప్రాంత ప్రజానీకం గంపెడాశతో ఉంది.

**పోరాటయోధుడు కందుల**

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పోరాట యోధుడయ్యారు. జిల్లా ఏర్పాటుతో పాటు వెలుగొండను పూర్తి చేసేందుకు ప్రతిపక్ష నేతగా ఆయన చేసిన పాదయాత్ర, ధర్నాలు, దీక్షలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. అధికారం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించకుండా కార్యసాధనే తన లక్ష్యమని ఎమ్మెల్యే కందుల నిరూపిస్తున్నారు. వెలుగొండ ప్రాజెక్టు మార్కాపురం ప్రాంతానికి శరణ్యమని గుర్తించిన ఆయన 21 రోజుల పాటు ఎండ, వాన అనే వాటిని పక్కన పెట్టి ప్రజలు, రైతుల కోసం నియోజకవర్గ వ్యాప్తంగా 150 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి ప్రజల ప్రసంసలు అందుకున్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టడంతో ఎమ్మెల్యే కందుల కృషి ఫలిస్తుందని ఈ ప్రాంత ప్రజానీకం ఆశాభావం వ్యక్తం చేశారు. నేడు వెలుగొండ ప్రాజెక్టుకు సంబంధించి రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నారు. బడ్జెట్‌తో సంబంధం లేకుండా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు జిల్లా పాలకులు అంటున్నారు. పశ్చిమ ప్రాంతంలో వైసీపీ పాలనలో ఆ పార్టీకి చెందిన వారే ఎమ్మెల్యేలు, మంత్రులు అయినా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పై ఒత్తిడి తెచ్చి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయించలేకపోయారు. ప్రాజెక్టును పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసి పశ్చిమ ప్రాంత ప్రజానీకంలో అభాసుపాలయ్యారు.

**జిల్లా ఏర్పాటులో ఎమ్మెల్యే కందులే కీలకం....**

ఎమ్మెల్యే కందుల మార్కాపురం జిల్లా ఏర్పాటు కోసం ప్రతిపక్షంలో 65 రోజుల పాటు ధర్నాలు, దీక్షలు నిర్వహించారు. అనేక పోరాట కార్యక్రమాలు చేపట్టారు. వెనుకబడ్డ మార్కాపురం ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేసి గిరిజనుల ఆర్థికాభివృద్ధికి పాటుపడాలని , రైతన్నల కళ్ళల్లో ఆనందాన్ని చూసేందుకు అప్పట్లో సుదీర్ఘ పోరాటాలు చేశారు. అన్ని ప్రతిపక్ష పార్టీలను కలుపుకుని కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మద్ధతు చూరగొన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం జిల్లా ఏర్పాటు విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వహించింది. అప్పటి వైసీపీ ఎమ్మెల్యేలు, అప్పటి జిల్లా మంత్రి కూడా మార్కాపురంను జిల్లా చేయాలని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని అడిగే సాహసం చేయలేకపోయారనే విమర్శలు మూటగట్టుకున్నారు. అప్పటి మంత్రి సురేష్ వైసీపీ అధికారంలోకి రాకముందు జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కానీ ఆ హామీని అధికారంలోకి వచ్చాక పట్టించుకోకపోవడంతో పాటు జిల్లాల పునర్విభజన సమయంలోనూ మార్కాపురం జిల్లా అధినేత వద్ద నోరు మెదపని పరిస్థితి. హామీ ఇవ్వడంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని నెరవేర్చి ఈ ప్రాంత ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, వెలుగొండ ప్రాజెక్టు పూర్తయి ఈ ప్రాంత ప్రజానీకానికి తాగు, సాగు నీరు అందిస్తే వెలుగొండ ప్రాజెక్టు ప్రాంతంలో చంద్రబాబునాయుడుకు గుడి కట్టిస్తానని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జిల్లా ఏర్పాటు సందర్భంగా చేసిన వ్యాఖ్యలను నేడు ఈ ప్రాంత ప్రజలు మరో సారి గుర్తు చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం పశ్చిమ ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తుంది. ఆ ప్రతి ఒక్క అడుగులో ఎమ్మెల్యే కందుల అడుగు ఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.












# ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం















పోలీసు కాన్వాయ్ ట్రయల్ రన్ పూర్తి చేశారు. అనంతరం సీఎం సభ వేదిక వద్ద హెలిప్యాడ్ వద్ద డాగ్ స్క్వాడ్‌తో పర్యవేక్షించారు. అనంతరం ఎస్పీ వారి సిబ్బందితో నిరంతరం పర్యవేక్షణలో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పలు సలహాలు, సూచనలు చేశారు.

**సిద్ధమైన వేదిక.. గ్యాలరీలు :**

మార్కాపురం-తర్లుపాడు రహదారిలో బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. సభా వేదిక, అన్ని రంగాల వారికి వేర్వేరుగా గ్యాలరీలు సిద్ధం చేశారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

**పటిష్ఠ బందోబస్తు :**

ముఖ్యమంత్రి పర్యటనకు జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. మార్కాపురం జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. సీఎం పర్యటనను పురస్కరించుకుని ముందస్తు ఏర్పాట్ల నిమిత్తం ఇప్పటికే పలుమార్లు పర్యటించి పరిశీలించారు. పర్యటనకు నలుగురు డీఎస్పీలు, 23 మంది సీఐలు, 65 మంది ఎస్ఐలు, 132 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 300 మంది కానిస్టేబుళ్లు, 57 మంది మహిళా సిబ్బంది, 240 మంది హోంగార్డులు, మరో 50 మంది ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది, బందోబస్తు విధుల్లో భాగం కానున్నారు.

**సీఎం రాక.. పనులు చకచకా...**

వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ నిర్మాణ పనులు శరవే గంగా జరుగుతున్నాయి. కాలువను తవ్వుతూ, లైనింగ్ వేస్తూ పనుల్లో వేగం పెంచారు. గంటవానిపల్లె నుంచి ఫీడర్ కాలువ వరకు 1.5 కిలో మీటర్ల తారు రహదారితో పాటు సమీపంలో హెలిప్యాడ్ నిర్మాణం పూర్తి చేశారు. దీని సమీపంలో పైలాన్ పనులు పూర్తి చేశారు. రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేయనున్నారు.

# ఏడేళ్ల ఆశ...ఆపదలో ఆపన్నహస్తం

కుటుంబం తీవ్ర ఆందోళన చెందింది. ఆర్థిక పరిస్థితి దుర్భలంగా ఉండటంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి. కొందరు దాతలను ఆశ్రయించారు. సోషల్ మీడియాలో విషయాన్ని వెల్లడించారు. కొందరు మంచి మనసున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి వాట్సాప్ ద్వారా సమాచారం అందించారు.

**ఒక్క మెసేజ్... వెంటనే స్పందన...**

విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే ఏలూరి తన క్యాంపు కార్యాలయ ప్రతినిధులకు సమాచారం ఇచ్చి, “పాపకు వైద్యం ఆలస్యం కాకూడదు” అని ఆదేశించారు. మొదట తన వంతుగా రూ.50,000 స్వంత నిధులను పంపించి, స్థానిక నాయకులు నాయుడు హనుమంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావుల చేతుల మీదుగా కుటుంబానికి అందజేశారు. అక్కడితో ఆగకుండా, గుంటూరులోని రామకోటయ్య పిల్లల ఆసుపత్రి వైద్యులను క్యాంప్ కార్యాలయ బృందం 22వ తేదీన సంప్రదించింది. అలాగే పాపకు అవసరమయ్యే వైద్యానికి సంబంధించి ఎస్టిమేట్ కాపీని ఇవ్వాలని కోరారు. 23వ తేదీన వైద్యులు ఎస్టిమేట్ ను అందజేశారు. వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అవసరమైన మొత్తం మంజూరు చేస్తాం, వెంటనే చికిత్స ప్రారంభించండి అని ఎమ్మెల్యే ఏలూరి వైద్యులకు స్పష్టంగా సూచించారు.

**చికిత్స ప్రారంభం ...**

దీంతో వైద్యులు చిన్నారికి చికిత్స ప్రారంభించారు. 24వ తేదీ



ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే ఏలూరి సిఫార్సుతో చిన్నారి వైద్యానికి అవసరమయ్యే మొత్తాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.3,02,598 తన రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించి వారికి అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.3,02,598 లక్షలతో చిన్నారి వైద్యానికి పూర్తి స్థాయి ఆర్థిక భరోసా లభించింది. చికిత్స ఆలస్యం కాకుండా ముందుగానే ఆసుపత్రి వైద్యులకు భరోసా ఇవ్వడం ద్వారా పాప ప్రాణాలను కాపాడేందుకు ఎమ్మెల్యే తీసుకున్న చొరవ స్థానికులను కదిలించింది.

**“ప్రజల సేవే నా ధ్యేయం” : ఎమ్మెల్యే ఏలూరి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్రజల సేవే నా ధ్యేయం. ఎవరికైనా అత్యవసర పరిస్థితులు వచ్చినప్పుడు ప్రభుత్వం అందించే ప్రతి సహాయం వారికి చేరేలా చూడటం నా బాధ్యత. ఒక చిన్నారి ప్రాణం కాపాడటం కంటే గొప్ప పని లేదని తెలిపారు.

**రాజకీయాలకు అతీతంగా సేవా దృక్పథం...**

వైసీపీ వాలంటరీగా పనిచేసిన చాందిని కుటుంబానికి కూడా అదే మానవీయ దృష్టితో అండగా నిలవడం ఎమ్మెల్యే ఏలూరి విశాలహృదయానికి నిదర్శనం అని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. పార్టీలు వేరు కావచ్చు కానీ ప్రాణాల ముందు రాజకీయాలు లేవని ఆయన చర్య స్పష్టం చేసింది.

**గ్రామస్తుల ప్రశంసలు...**

ప్రజల మధ్యే ఉండి సమస్యలు తెలుసుకుని వెంటనే స్పందించడం ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేకతగా మారిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఏలూరి ఉన్నారనే నమ్మకం మాకు ధైర్యం ఇస్తోందని బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమై తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్చూరు ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు, టీడీపీ మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, కరి శ్రీనివాసరావు, వలేరు మార్క్, రఫీ, వడ్లమూడి సాంబయ్య, బోడెంపూడి సుబ్బారావు, కామేపల్లి హరి బాబు, ముస్లిం మైనారిటీ నాయకులు ఆరిఫా, మస్తాన్ బాబా, ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ పోస్టర్ ఆవిష్కరణ



**(షణ్ముఖ వెలుగు, సిఎస్‌పురం, ఫిబ్రవరి 24)**

ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు బోబ్బురి రమేష్ అధ్యక్షతన బుధవారం జరిగే ముఖ్యమంత్రి మార్కాపురం పర్యటన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ వి శ్రీనివాసరెడ్డి మండల పరిశీలకులు జయహో చంద్రన్న - సాహో వెలుగొండ పోస్టర్ ను ఆవిష్కరించారు. నేడు జరగబోయే సభకు సియస్‌పురం మండలం నుంచి ప్రజలు పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు కూటాగుళ్ల మహబూబ్ బాషా, టౌన్ అధ్యక్షులు బత్తుల వేంకటాద్రి, యూనిట్ ఇంఛార్జి చవా చంద్రశేఖర్, క్లస్టర్ ఇంఛార్జి వెంకట కొండయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణంరాజు, టౌన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, అమడసని బలకేశవరెడ్డి, బలకాశయ్య, సురేష్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షల మేరకు వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలి

### ప్రాజెక్టు ముంపు బాధితులను ఆదుకోవాలి

### ముఖ్యమంత్రి చంద్రబాబును డిమాండ్ చేసిన సిపిఐ



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 24)**

గత మూడు దశాబ్దాల క్రితం శంకుస్థాపన జరిగినప్పటికీ నేటికి పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకపోవడం పాలకుల నిర్లక్ష్యమే కారణమని సిపిఐ రాష్ట్ర నాయకులు అందే నాసరయ్య విమర్శించారు. మంగళవారం ఉదయం స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా మార్కాపురం ప్రాంతం అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడి పోయిందని, వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం ఏమాత్రం లేని ప్రాంతం ఈ దేశంలో ఏదైనా ఉంది అంటే అది ఒక్క మార్కాపురం జిల్లా మాత్రమేనని ఆయన అన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వేసిన పంటలు పండక, ఒకవేళ కొద్దిపాటి పంటలు పండినప్పటికీ వాటికి సరైన గిట్టుబాటు ధర లేక రైతులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. కృష్ణ జలాల కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్న మార్కాపురం ప్రాంత ప్రజలకు వెలిగొండ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందాని ఆత్రుతతో ఉన్నారని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు నేటికీ ఆర్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయకపోవడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. బాధితులు తమకు న్యాయం చేయాలని అనేక సంవత్సరాలుగా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నప్పటికీ పాలకవర్గాలు స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా ముంపు గ్రామాల బాధితుల ఆక్రందనను దృష్టిలో ఉంచుకొని ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ను డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వస్తే సంవత్సర కాలంలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి కృష్ణా జలాలను ప్రజలకు అందిస్తామని వాగ్దానం చేసిన ఎన్డీఏ కూటమి ఆ మాటలు నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాలను జీవన ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ తో సంబంధం లేకుండా రూ. రెండు వేల కోట్లు మంజూరు చేయాలని సిపిఐ నాయకులు అందే నాసరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు మార్కాపురం జిల్లా ప్రకటించిన అనంతరం మొదటిసారిగా జిల్లా పర్యటనకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కు స్వాగతం పలుకుతూ మరోవైపు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. అలాగే వెనుకబడిన మార్కాపురం జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించి, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని నాసరయ్య కోరారు. ఈ విలేకరుల సమావేశంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఎస్‌కె ఖాసిం, పార్టీ నాయకులు గుండాల కాశయ్య, డి కేశవరావు, ఎం శంకర్రావులు పాల్గొన్నారు.

# అధికారుల్లో క్రమశిక్షణ, చురుకుతనం ఉండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్






**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఫిబ్రవరి 24)**

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో పురోగతి సాధించడానికి అధికారులలో క్రమశిక్షణ, చురుకుతనం ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. చుండూరు మండలంలోని అన్ని శాఖల మండలస్థాయి అధికారులకు నైపుణ్యాలు మెరుగు పరిచే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించారు. విద్యా రంగంలో చుండూరు మండలం పురోగతి లేకపోవడం ఏమిటని కలెక్టర్ ప్రశ్నించారు. విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండాలన్నారు. 22 మంది డ్రాప్ అవుట్స్ ఉండడంపై ఆరా తీశారు. ఉపాధ్యాయులు సక్రమంగా పనిచేయడం లేదా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్తీర్ణత శాతం పెరగాలన్నారు. 15 సచివాలయాల పరిధిలో అక్షరాంధ్ర కార్యక్రమానికి 2,280 మందిని మాత్రమే ఎంపిక చేయడమేమిటన్నారు. నిరక్షరాస్యులైన వయోజనులందరినీ అక్షరాస్యులుగా చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని గుర్తించి తదనుగుణంగా పనిచేయాలన్నారు. ఆలపాడు స్వర్ణ సచివాలయ సిబ్బంది హాజరు సరిగా లేకపోవడం, పనితీరులో వెనుకబాటుపై నిలదీశారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాలలో సర్వేయర్ల డిప్యూటేషన్ రద్దు చేయాలన్నారు. చుండూరు మండలం యడ్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులు పురోగతి లేకపోవడం ఏమిటని కలెక్టర్ ప్రశ్నించారు. కేవలం 66.78 శాతమే పనులు జరగడం, నిరుపేదలకు ఉపాధి కల్పించలేకపోవడంపై అరా తీశారు. పనుల ఎంపిక, తదితర అభివృద్ధి కార్యక్రమాలలో సచివాలయాల సిబ్బందిని వినియోగించాలన్నారు. అధికారులు క్రమశిక్షణ, చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రతిరోజు క్రమశిక్షణతో నిర్వహించాలన్నారు. మీ విధులలో నిర్లిప్తత ఉండరాదని, పునరుత్తేజంతో పనిచేయాలన్నారు. మీరు పనిచేసే ప్రాంతాలలో మీ పట్ల ప్రజలలో విశ్వసనీయత పెంచాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే పురోగతిలో మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఉద్యానవన శాఖ ఏడి ఎంఏ కలీం, చుండూరు మండలం తహసిల్దార్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెదగంజాం వాసికి అవార్డు ప్రతిష్టాత్మక స్వర్ణనంది 2026 అవార్డు అందజేత



**(షణ్ముఖ వెలుగు, చినగంజాం, ఫిబ్రవరి 24)**

బాపట్ల జిల్లా చినగంజాం మండలం పెదగంజాం పంచాయతీ అవులదోడ్డి గోల్లపాలెంకు చెందిన రంగ స్థలకళాకారుదు డాక్టర్ యం.వై.కె యాదవ్ కు ప్రతిష్టాత్మక స్వర్ణనంది-2026 అవార్డును




తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నందు ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్ నందు ఆదివారం జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. రంగస్థలం (నాటక రంగం) అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిష్టాత్మకంగా అందించే స్వర్ణ నంది-2026 అవార్డును సినీ టీవీ ఆర్టిస్ట్ ప్రముఖ న్యూరోడాలజిస్ట్ దేవాజ్ఞ శర్మ, సినీ ప్రముఖులు కర్రి నగేష్-ప్రితి నిగమ్, అశోక్‌రావు, విజయ్ యాదవ్, శృతి, నిఖిత చౌదరి, డాక్టర్ చాపల ప్రకాష్ సమక్షంలో యంవైకె యాదవ్‌కు అందజేశారు. ప్రతిష్టాత్మకంగా స్వర్ణ నంది-2026 అవార్డు అందుకున్న డాక్టర్ యంవైకె యాదవ్‌ను మండలంలోని పలువురు ప్రముఖులు అంభినందించారు.

# డిప్యూటేషన్ రద్దు చేయాలి

### జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఫిబ్రవరి 24)

రీ సర్వే జరుగుతున్న గ్రామాలలో ఉప తహసిల్దార్, సర్వేయర్ల డిప్యూటేషన్ రద్దు చేయాలని జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ తెలిపారు. రెవెన్యూ, తదితర అంశాలపై రాష్ట్ర రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రీ సర్వే జరిగే గ్రామాలలోని సర్వేయర్లు తప్పనిసరిగా సంబంధిత గ్రామంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని సాయి ప్రసాద్ చెప్పారు. పట్టాదారు పాస్ పుస్తకం పంపిణీ ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. ఐ విఆర్ఎస్ లో అధిక శాతం సాధించేలా ప్రభుత్వ సేవలు ఉండాలన్నారు. ప్రజలకు మేలు జరిగేలా అధికారులు పనిచేయాలన్నారు. బాపట్ల జిల్లాలోని 10 గ్రామాలలో రీ సర్వే ప్రక్రియ సాగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, స్పష్టం చేశారు. 6,400 పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు 1,287 మందికి పంపిణీ చేసినట్లు వివరించారు. మిగిలిన పట్టాదారు పాసు పుస్తకాలు తక్షణమే అర్హులైన ప్రజలకు పంపిణీ చేయాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, ఈకేవైసీ ప్రక్రియ 68.32 శాతానికి చేరిందన్నారు. బాపట్ల జిల్లా రాష్ట్రంలోని 5వ స్థానంలో నిలిచిందన్నారు. సమావేశంలో సిసి ఎల్ ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి, జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట, భూములు రికార్డుల శాఖ ఏడి శేషగిరిరావు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ పర్యవేక్షకులు షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయండి


### మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఫిబ్రవరి 24)

తర్లుపాడు గ్రామంలో గల శ్రీ విరబ్రహ్మం స్వామి ఆలయంలో మాజీ నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమ ప్రత్యేక పూజలు నిర్వహించి మార్కాపురం జిల్లా అనేది ఎంతో మంచిది అని వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి అయితే పరిశ్రమలు జిల్లా అవ్వడంతో అన్ని కార్యాలయాలు దగ్గరలో ఉండటం తర్లుపాడు మండల ప్రజల అదృష్టం అని అన్నారు రేపు బుధవారం మార్కాపురం పట్టణంలో జరిగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభను జయప్రదం చేయమని మాజీ మంత్రి దేవినేని ఉమా, జిల్లా నాయకులు బెజవాడ సురేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు ఉడుముల చిన్నపరెడ్డి, ఈర్ల వెంకటయ్య, కాళంగి పెద్ద శ్రీనివాసులు, కొలగట్ల కాశీశ్వర రెడ్డి, గోసు వెంకటేశ్వర్లు, మేకల వెంకట్, షేక్ ఖాసీంవలి, కుందురు చిన్న కాశీరెడ్డి, ఈర్ల పెద్ద కాశయ్య, షేక్ అఫ్రోజ్, వెన్నా వెంకటరెడ్డి, కొండెబోయిన సునీల్, పఠాన్ కరీముల్లా, షేక్ బాషా,దొడ్డా సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ప్రొబేషనరీ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికైన నేతాజీ ఇన్స్టిట్యూట్ విద్యార్థి



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఫిబ్రవరి 24)

ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్ (ఐబిపిఎస్) వారు సోమవారం రాత్రి విడుదల చేసిన ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ప్రొబేషనరీ ఆఫీసర్ ఉద్యోగాల తుది ఫలితాలలో మార్కాపురం పట్టణంలోని నేతాజీ ఇన్స్టిట్యూట్ అఫ్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నందు శిక్షణ పొందిన దుమావత్ అంజి నాయక్ (1824004315) కర్ణాటక గ్రామీణ బ్యాంక్ పిఓ ఉద్యోగానికి ఎంపికైనట్లు సంస్థ గౌరవ సలహాదారులు కాశిరెడ్డి తెలిపారు. ఉద్యోగం సాధించిన అభ్యర్థి అంజి నాయక్ మాట్లాడుతూ తనకు బ్యాంక్‌లో ఆఫీసర్ ఉద్యోగం సాధించడానికి కారణం కేవలం నేతాజీ ఇన్స్టిట్యూట్ అధ్యాపకుల బోధన మెలుకువలు, అర్థమెటిక్, రీజనింగ్‌లో తారక్, కాశిరెడ్డి ఉపాధ్యాయులు అందించిన షార్ట్ కట్ మెథడ్స్, స్పీడ్ మ్యాథ్స్ట్రిక్స్‌లా దోహదపడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగం సాధించిన అంజి నాయక్‌ను ఇన్స్టిట్యూట్ అధ్యాపక బృందం తారక బ్రహ్మం, శేషు, గౌతమ్, ఫణికుమార్, ఫణింద్రరెడ్డి, వీరభద్రారెడ్డి, రమణారెడ్డి, రాజశేఖర్, వెంకటేశ్వరనాయక్, గణేష్ అభినందనలు తెలిపారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకుంటే సీఎం ఇల్లు ముట్టడి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)

రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలు రూ.7,200 కోట్లు అని విడుదల చేయకుంటే రాబోయే రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యార్థులు రావలసిన ఫీజు బకాయిల్ని విడుదల చేయాలని, పీజీ విద్యార్థుల స్కాలర్షిప్పులకు ఆటంకంగా ఉన్న జీవో నెంబర్ 77ని రద్దు చేయాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ )రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం ఒంగోలులోని ప్రకాశం భవన్ ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ భవనం నుంచి విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి చర్చ్ సెంటర్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్నారు. అనంతరం ధర్నా ఉద్దేశించి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న విద్యార్థులు, యువజనులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. యువగలం పాదయాత్రలో నారా లోకేష్ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయలు మొత్తం విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇంతవరకు ఆ హామీని అమలు చేయలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 77ని రద్దుచేసి అర్హులైన వారందరికీ రియంబర్స్మెంట్ అమలు చేస్తామన్న హామీ ఏమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీలలో 4,200 పోస్టులు ఖాళీగా ఉంటే భర్తీ చేయడం లేదన్నారు, ఫలితంగా ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో ఉన్న ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి నిధులు లేక విల విల లాడుతుందన్నారు. తక్షణమే యూనివర్సిటీకి వంద కోట్లు నిధులు కేటాయించాలన్నారు. ట్రిబుల్ ఐటీ విద్యాసంస్థకి సొంత భవనాలు లేకపోవడం వల్ల, మౌలిక వసతులు కల్పించకపోవడం వల్ల, హాస్టల్లో భోజనం సరిగా లేకపోవడం వల్ల విద్యార్థులు నిత్యం ఇబ్బంది పడుతున్నారని, కనుక ట్రిబుల్ ఐటికి సొంత భవనాలు కట్టించాలని డిమాండ్ చేశారు.. మార్కాపురం జిల్లాను నామ మాత్రంగా ప్రకటించారు కానీ, బడ్జెట్ సమావేశాల్లో ఆ జిల్లా అభివృద్ధికి రూపాయి కూడా కేటాయించలేదన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు ఎం సునీల్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు పరిస్థితి తీవ్రంగా ఉందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచకపోవడం వల్ల విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పేరిట వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పచెబుతున్న ప్రభుత్వానికి, ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి చేయుటలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా నాయకులు వి కోటి, బెంజిమెన్, ఇలియాజ్, దాసరి వెంకటేష్, చొప్పరా తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు.

# సమర శంఖం పూరించి.. విజయఢంకా మోగిద్దాం

### ఎన్నికల సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### ఎస్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టీకేఎస్ ప్రసాద్, ఆర్ దేశా నాయక్ డిమాండ్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఫిబ్రవరి 24)

ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్నా..ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించి తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలైన 11వ పిఆర్‌సి లోని బకాయిల చెల్లింపు, 12వ పి ఆర్ సి కమిటీని నియమించడం, మధ్యంతర భృతి తక్షణ ప్రకటన) సి.పి.ఎస్. రద్దు, పదవీ విరమణ చెందిన రోజే అన్ని రకాల పెన్షన్ చెల్లింపులు, మెమో నెంబర్.57 అమలు, పెండింగ్ లో ఉన్న డి.ఎ. ల విడుదల తదితర హామీలు ఇచ్చి ఇప్పటికి రమారమి ఇరవై నెలలు దాటినా.. చెల్లించవలసిన బకాయిలు రమారమి ఇప్పటికి 34 వేల కోట్లకు చేరుకొన్నా..ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రోజురోజుకు ఆర్థికంగా నష్టం కలుగుతున్నా.. ఎన్నికల మేనిఫెస్టోలోని హామీల గురించి ఎన్నిసార్లు ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ.. ప్రభుత్వం నుంచి ఏమాత్రం స్పందన లేకపోవడం,కనీసం పట్టించుకోకపోవడం,నిర్లక్ష్య వైఖరులకు నిరసనగా ఎస్.టి.యు సంఘ రాష్ట్ర నాయకత్వం, సమస్యల సాధన కోసం, మూడు దశల పోరాటాలకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా మొదటి దశలో జనవరి 30న సమస్యల సాధన కోరుతూ.. అన్ని మండల తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాల సమర్పణ. రెండవ దశలో జిల్లా కలెక్టర్ వారి కార్యాలయాల ఎదుట ఫిబ్రవరి 13 న ధర్నా నిర్వహించే కార్యక్రమం అందరి కార్యకర్తల, నాయకుల సహకారంతో దిగ్విజయంగా పూర్తి చేయబడింది. ఇప్పుడు విజయవాడ ధర్నాచౌక్ లో ఫిబ్రవరి 25 న నిర్వహించబడే ఛలో విజయవాడకు సంబంధించిన మూడవ దశ కార్యక్రమం సమర శంఖం పూరించి.. విజయఢంకా మోగించి.. మార్కాపురం జిల్లాలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎస్ టి యు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ దేశా నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శామ్యూల్, డి తిరుపతి నాయక్, గౌరవ అధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఆర్ మాలకొండ నాయక్, జిల్లా కౌన్సిలర్ మురళి గోపాల్, ఆత్మానంద ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఎస్కే కలాం, ఆంజనేయులు, జీవి నరసయ్య, శ్రీనివాసులు, సతీష్, నాగరాజు, సక్రు నాయక్, మస్తాన్, సాయిబాబా, రవీంద్ర, దేవప్రసాద్, గుల్షన్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారమే ప్రైవేటు అంబులెన్స్ ఛార్జీలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 24)

ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల ప్రకారమే ప్రైవేట్ అంబులెన్స్ యజమానులు ప్రజల నుండి ఛార్జీలు వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అంబులెన్స్ రవాణా చార్జీల పోస్టర్ పట్టికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకంటే అధికంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అధిక ఛార్జీలు వసూలు చేసినట్లయితే టోల్ ఫ్రీ నంబర్ 7702806804 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అలాగే డిఎంహెచ్ఓ లేదా సంబంధిత అధికారులకు కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, డిసిహెచ్ డాక్టర్ పద్మవతి, డిఆర్డిఎ పీడీ సింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాల దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్









(షణ్ముఖ వెలుగు, చినగంజాం, ఫిబ్రవరి 24)

ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల దరఖాస్తులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. చినగంజాం మండలం, గొనసపూడి గ్రామంలో ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల స్థితిగతులను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. గొనసపూడి గ్రామంలో ఇండ్ల స్థలాల కోసం 12 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు. దరఖాస్తు దారులలో మెదబలిమి దానమ్మ, భర్త బోసు బాబు వారి స్థితిగతుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు ఏ విధంగా చేసుకున్నారు, ఎవరికి చేసుకున్నారు, ఎక్కడ చేశారు అని ఆన్లైన్ దరఖాస్తు ఆధారంగా వారి వివరాలను ఆయన అడిగారు. దానమ్మ తనకు భర్త లేదని, ఉండడానికి నివాసం లేదని, తన మామ ఇంట్లో తలదాచుకుంటున్నానని, ఆమెకు ఎటువంటి ఆస్తిపాస్తులు లేవని, అందుకు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నానని ఆమె కలెక్టర్ కు తెలిపారు. ఇండ్ల స్థలాల కోసం గోనసపూడి గ్రామంలో దరఖాస్తు చేసుకున్న 12 మందికి ఒక్కొక్కరికి 3 సెంట్లు చొప్పున ఎల్‌పిఎం సంఖ్య 1179 లోని 36 సెంట్లు ఖాళీ ప్లాట్ లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. ఆ స్థలంలో ప్లాట్లు ఖాళీగా ఉండుటకు గల కారణాలను ఆయన ఆర్డీఓను అడిగి తెలుసుకున్నారు. చీరాల డివిజన్లో ఇళ్ల స్థలాల ధరఖాస్తుల విషయమై ఆయన ఆర్డీఓను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, చినగంజాం మండల రెవెన్యూ అధికారి జె ప్రభాకరరావు, వీఆర్వో నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నగర్ భూమి పై టిడిపి, వైసిపి హోరాహోరీ

**కార్మిక నగర్ సమస్యకు రాజకీయ రంగు**
**మీది తప్పంటే, మీదే తప్పంటూ పరస్పర విమర్శలు**
**తొలిసారి సమస్య పై నోరు విప్పిన టిడిపి**
**పేదలకు న్యాయం చేయాలంటూ**
**సోమవారం కలెక్టర్‌కి వైసీపీ వినతి పత్రం**









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)**

ఒంగోలు నగర పరిధిలోని కార్మిక నగర్ భూమి సమస్య రాజకీయరంగును పూసుకుంది. మీ హయాంలో తప్పు జరిగిందంటూ వైసీపీ, కాదు మీ హయాంలోని తప్పు జరిగింది అంటూ టిడిపి, వైసిపిలు పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. కార్మిక నగర్ లో పేదలు వేసుకున్న గుడిసెలను అర్ధరాత్రి సమయంలో కొందరు జెసిబిలతో, మంది మార్బలంతో వచ్చి పీకి వేశారు. ఆ సమయంలో గానీ, ఆ తర్వాత గాని రెవిన్యూ అధికారులు గాని, పోలీసులు గాని ఆ ప్రాంతానికి వచ్చి కనీసం జరిగిందో తెలుసుకోవటానికి కూడా ప్రయత్నించలేదు. కమ్యూనిస్టు పార్టీ ల ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న పేదలు తమకు న్యాయం చేయాలంటూ కలెక్టరేట్ ముందు ధర్నాలు నిర్వహించిన ఫలితం దక్కలేదు. ఘటన జరిగి 20 రోజులు దాటుతున్న అధికారులు మిన్న కున్నారు. చివరికి సమస్యలోకి వైసిపి రంగ ప్రవేశం చేయటంతో, టిడిపి కూడా ఆ భూమిపై మాట్లాడటం ప్రారంభించింది. టిడిపి మీడియా సమావేశం ఏర్పాటు చేసి భూమి వివరాలు చెప్పేందుకు ప్రయత్నిస్తుండగా, వైసిపి మాత్రం పేదలకు న్యాయం చేయాలంటూ కలెక్టర్కు వినతి పత్రాలు అందజేసింది.

**టిడిపి పై బురద చల్లేందుకు ప్రయత్నిస్తుంది....**

కార్మిక నగర్ భూ వివాదం పై వైసిపి టిడిపి పై బురద చల్లేందుకు ప్రయత్నిస్తుందని టిడిపి మాజీ ఒంగోలు ఏఎంసీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్మిక నగర్ భూ సమస్యపై వైసిపి చేస్తున్నది తప్పుడు ప్రచారం అన్నారు. సర్వే నెంబర్ 186 ప్రభుత్వ భూమిలో 2009లో కొందరు గుడిసెలు వేసుకొని, దొంగ పట్టాలు సృష్టించారన్నారు. ఇది 2012 వరకు కొనసాగిందన్నారు. 2019లో వైసీపీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల నుండి డబ్బులు వసూలు చేసి తిరిగి గుడిసెలు వేయించారన్నారు. అయితే పేదలు వద్ద ఉన్న పట్టాలు ఆర్డిఓ, ఎమ్మార్వోలు ఈపాటికి చెల్లవని పేర్కొన్నారు. అసలు హక్కుదారులు ఒకరైతే, ఆక్రమణదారులు మరొకరు అన్నారు. ఈపాటికి ఒంగోలు నగరంలో వైసీపీ చేసిన తప్పులను సరి చేస్తున్నామన్నారు. ఆ బాధ్యత తమ పార్టీపై ఉందన్నారు. ఈపాటికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఒంగోలు నగరంలోని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. ఆ భూమికి టీడీపీకి ఎటువంటి సంబంధం లేదన్నారు. సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, ఒంగోలు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారు మదన్, బొడ్డపాటి వెంకట్, కుమార్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

**పేదలంటే టిడిపికి చులకన....**

పేదలంటే తెలుగుదేశం పార్టీకి చులకన, నిర్లక్ష్యభావమని ఒంగోలు నియోజక వర్గం వైసిపి ఇన్చార్జి చుండూరి రవిబాబు పేర్కొన్నారు. సోమవారం కార్మిక నగర్ పేద బాధితులతో కలిసి కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ ఒంగోలు నగర పరిధిలో కార్మిక నగర్లో పేదల గుడిసెలు కూల్చి, దాడి చేసి 20 రోజులు జరుగుతున్న కనీసం అధికారులు కానీ, పోలీసులు గాని తొంగి చూడకపోవడం దుర్మార్గమన్నారు. అధికారులు వెంటనే స్పందించి కార్మిక నగర్ భూములు ప్రభుత్వానివో, ప్రైవేటువో తేల్చి చెప్పాలన్నారు. అవి ప్రభుత్వ భూములు అని తేలితే వెంటనే అధికారులు అక్కడ నివసిస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు భూములని తేలితే కార్మిక నగర్ పేదలకు ప్రభుత్వం వెంటనే భూములు చూపాలని కోరాడు. కార్మిక నగర్ పేదలకు న్యాయం జరిగే వరకు వైసిపి అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి ఒంగోలు నగర అధ్యక్షులు కటారి శంకర్, కార్మిక నగర్ పేదలు పాల్గొన్నారు.

# కిల్కారి సేవల పై అవగాహన కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, చినగంజాం, ఫిబ్రవరి 24)**

కిల్కారి అనేది గర్భిణీలు, బాలింతలకు గర్భధారణ, ప్రసవం, శిశు సంరక్షణపై అవగాహన కల్పించే కేంద్ర ప్రభుత్వ ఉచిత మొబైల్ ఆధారిత సేవ అని ప్రతి గర్భిణీ, బాలింత ఈ కిల్కారి సేవలను వినియోగించుకోవాలని డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ సుగుణ అన్నారు. మంగళవారం చినగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్నగంజాం 02 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాన్ని డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ సుగుణ, రీజినల్ కిల్కారి ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణీలు మరియు బాలింతలను కలుసుకుని, వారికి అందుతున్న ఆరోగ్య సేవలు మరియు కిల్కారి సేవల అమలు గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు కిల్కారి కాల్స్ ఉపయోగాలు గురించి వివరించి, గర్భిణీలు, బాలింతలు కిల్కారి కాల్ నెంబర్ 911600403660ను తమ మొబైల్ ఫోన్‌లో సేవ్ చేసుకోవాలని సూచించారు. కిల్కారి సందేశాలను మరలా వినాలనుకుంటే 14423 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి వినవచ్చని తెలిపారు. కిల్కారి సేవల ద్వారా నెలకు ఒకసారి వాయిస్ కాల్ రూపంలో తల్లి-శిశు సంరక్షణకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం అందిస్తారని తెలిపారు. కేంద్రం ప్రభుత్వం మాత శిశు మరణాలు తగిచటానికి కిల్కారి కాల్స్ ప్రవేశ పెట్టటం జరిగింది. ఈ కాల్స్‌లో గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం, హై రిస్క్ గర్భధారణ లక్షణాలు, బర్త్ ప్లాన్, టీకాలు, కుటుంబ నియంత్రణ, రక్తహీనత నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. గర్భధారణ నాల్గవ నెల నుంచి శిశువు ఒక సంవత్సరం పూర్తయ్యే వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ప్రతి గర్భిణీ, బాలింత ఈ కిల్కారి సేవలను వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.సాయి శ్రీ చరణ్, సిహెచ్ఓ ఝాన్సీ, పిహెచ్ఎన్ స్వర్ణలత, హెచ్‌వి ఉల్లా రాణి, రమాదేవి, ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాలను సత్వరమే పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వం తమ వాటా నిధులు విడుదల చేయాలి**
**మౌళిక సదుపాయాలకు రూ.180 కోట్లు మంజూరు చేయాలి**
**లబ్ధిదారులకు స్వాధీనం చేసే వరకు వడ్డీ మాఫీ చేయాలి**
**సిపిఎం డిమాండ్**





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)**

ఒంగోలు నగర పరిధిలో నిర్మాణంలో నిలిచిపోయిన టిడ్కో గృహాలను తక్షణమే పూర్తి చేసి లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. మంగళవారం నగర కమిటీ ఆధ్వర్యంలో చింతలలోని టిడ్కో గృహ సముదాయాలను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి రమాదేవి, జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు, నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావులతో కూడిన బృందం సందర్శించింది. గృహ సముదాయంలో జరుగుతున్న పనులపై షాపూర్‌జీ పల్లోంజీ ప్రతినిధి రాజశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్లంబింగ్, టైల్స్ అమరిక వంటి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డి రమాదేవి మాట్లాడుతూ 2018లో టీడీపీ ప్రభుత్వం రూపాయికే పేదవారికి పక్కా ఇళ్లు అందిస్తామని ప్రారంభించిన టిడ్కో ప్రాజెక్టును తరువాతి వైసిపి, కూటమి ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన కూటమి రెండేళ్లుగా జాప్యం చేస్తూ లబ్ధిదారులను మోసం చేస్తోందని దుయ్యబట్టారు. నగర పరిధిలో మూడు స్కీముల్లో రూ.3 లక్షలకు పైగా వ్యయంతో చేపట్టిన 4వేలకుపైగా గృహాల నిర్మాణం పూర్తి కాకపోవడం ప్రభుత్వ వైఫల్యమని ఆరోపణలు చేశారు . కేంద్ర ప్రభుత్వం తమ వాటా నిధులను విడుదల చేయగా, లబ్ధిదారులు కూడా బ్యాంకు రుణాల ద్వారా తమ వాటా చెల్లించారని తెలిపారు. అయినప్పటికీ గృహాలు పూర్తి కాకుండా స్వాధీనం చేయకముందే లబ్ధిదారులు వడ్డీ భారం మోయాల్సిన పరిస్థితి రావడం దారుణమన్నారు. ఈ వడ్డీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో పనులు పూర్తి చేసి ఉంటే 6 నుండి 12 నెలల వడ్డీ భారం తగ్గేదని, అద్దె ఇళ్లలో ఉండే ఇబ్బందులు తప్పేవని తెలిపారు. రియల్‌టైమ్ గవర్నెన్స్ అంటూ ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం టిడ్కో ఇళ్ల విషయంలో ఎందుకు జాప్యం చేస్తోందని ప్రశ్నించారు. కేరళలో పేదలకు 'పూరెస్ట్ ఆఫ్ పూర్' పేరుతో పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తున్నప్పుడు ఈ రాష్ట్రంలో ఎందుకు అమలు చేయలేకపోతున్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కూటమి హామీ మేరకు తక్షణమే తగినన్ని నిధులు కేటాయించి సకాలంలో ఇళ్ళ నిర్మాణం పూర్తి గావించి లబ్ధిదారులకు అందించాలని రమాదేవి డిమాండ్ చేశారు. లేని పక్షాన ప్రజల దృష్టిలో దగాచేసిన ప్రభుత్వంగా నిలిచిపోతుందని హెచ్చరించారు. చింతల ప్రాంతంలోని భూములు చౌడు నేలలు కావడంతో నివాసయోగ్యంగా ఉండేందుకు గ్రావెల్‌తో లెవలింగ్ పనులు చేపట్టాలని, త్రాగునీటి పైప్‌లైన్లు, విద్యుత్, రహదారులు వంటి మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2018లో ప్రారంభించిన పనులకు గత వైసిపి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు. ఈ కారణంగా 4,128 ఇళ్లు మొండి గోడలుగా మిగిలిపోయాయని తెలిపారు. ఇంకా సుమారు 300 గృహాలు ఫౌండేషన్ దశలోనే నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి పనులను పూర్తి చేయాలని, మౌళిక సదుపాయాల కోసం రూ.180 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో లబ్ధిదారులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు జి. రమేష్, తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు ఎస్ డి హుస్సేన్, ధారా వెంకటేశ్వర్లు స్థానిక నాయకులు హనుమంతరావు, రాఘవరావు, తదితరులు పాల్గొన్నారు.

## మిట్టమీదిపల్లి మోడల్ స్కూల్ నోటిఫికేషన్ విడుదల
## వెంటనే దరఖాస్తు చేసుకోవాలి

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఫిబ్రవరి 24)**

మార్కాపురం మండల పరిధిలోని మిట్టమీదిపల్లి గ్రామంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్లో 2026- 27 విద్యాసంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశాలకు అధికారిక నోటిఫికేషన్ విడుదలైందని స్కూల్ ప్రిన్సిపల్ బి వేణుగోపాల్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 23 నుండి మార్చి 31 వరకు మాత్రమే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మొత్తం 100 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొందిన ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

**దరఖాస్తు వివరాలు**

దరఖాస్తు కాలం: ఫిబ్రవరి 23 మార్చి 31, అడ్మిషన్ పరీక్ష: ఏప్రిల్ 12 (ఆదివారం) సమయం : ఉదయం 10:00-మధ్యాహ్నం 12:00వరకు. పరీక్ష విధానం : ఆబ్జెక్టివ్ (మల్టిపుల్ ఛాయిస్), దరఖాస్తు ఫీజు ఓసి/బిసి విద్యార్థులు రూ.200 ఎస్సి, ఎస్టి విద్యార్థులు రూ.125. దరఖాస్తు వెబ్‌సైట్ డబ్ల్యూ. డబ్ల్యూ. డబ్ల్యూ. సిఎస్ఈ.ఏపీజిఓవి.ఇన్, డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.ఏపీఎంఎస్. ఏపీసిఎస్ఎస్.ఇన్. పూర్తి వివరాలకు 7416438378, 9052460890, 8985056837 నెంబర్లను సంప్రదించవచ్చన్నారు. సీట్లు పరిమితంగా ఉన్నందున చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే అప్లై చేయాలని స్కూల్ ప్రిన్సిపల్ సూచించారు. అర్హులైన ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకుని మంచి విద్యా భవిష్యత్తుకు బలమైన అడుగు వేయాలని కోరారు.

## ఫ్లోరోసిస్ వ్యాధి పై అవగాహన సదస్సు






**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఫిబ్రవరి 24)**

ఫ్లోరోసిస్ వ్యాధి రాకుండా ఉండటానికి సురక్షితమైన నీటిని తాగాలని జిల్లా ఫ్లోరోసిస్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు. చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్నగంజాం హైస్కూల్ అవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరెడ్డి ఆద్వర్యంలో డాక్టర్ పి సాయి శ్రీ చరణ్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఫ్లోరోసిస్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్ ఫ్లోరోసిస్ గురించి విద్యార్థులకు అవగాహన, కమ్యూనిటీ సర్వే 2025-26 నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ పళ్ళ పై మచ్చలు, ఎముకల బలహీనత, కీళ్ల నొప్పులు, వైకల్యాలు ఏర్పడతాయన్నారు. ఎవరికైనా ఫ్లూరోసిస్ ఉన్నట్లయితే, కాచి చలరార్చి, వాడపోసిన నీటినే తాగాలన్నారు. ఆహారం విషయంలో కాల్షియమ్, విటమిన్ సి, మల్టీవిటమిన్ ఉన్నటువంటి ఆహారపదార్థాలు తీసుకోవాలని చెప్పారు. ఎవరికైనా స్కెలెటల్ ఫ్లూరోసిస్ ఉన్నట్లయితే, ప్రభుత్వం నెక్ బెల్ట్, కాలర్ బెల్ట్, వీల్ చైర్, టాయిలెట్ చైర్, వాకర్స్, వాకింగ్ స్టిక్స్ మొదలైన రెహాబిటేషన్ ఏక్విప్ మెంట్స్ అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోరోసిస్ కన్సుల్టేన్ట్ డాక్టర్ అనిల్ కుమార్, ఫ్లోరోసిస్ టెక్నీషియన్ అంజిరెడ్డి, పీహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి సాయి శ్రీ చరణ్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ చిరంజీవి, హెల్త్ అసిస్టెంట్ మురళి, ఏఎన్ఎం కల్పన, ఆశాలు, టీచర్స్ పాల్గొన్నారు.

## డిగ్రీ ఐదో సెమిస్టర్ ఫలితాలు విడుదల డాక్టర్ ఏ భారతీదేవి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)**

ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ 2023-26 బ్యాచి 5వ సెమిస్టర్ ఫలితాలను నేటి ఉదయం ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ నేటి ఉదయం డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఫలితాలను ఘనంగా విడుదల చేశారు. ఈ పరీక్షలకు నమోదు చేసు కున్న విద్యార్థులు మొత్తం 6334 మంది. హాజరైన విద్యార్థులు అన్ని కోర్సులకు సంబంధించి 5999 మంది. వీరిలో పాస్ అయినటువంటి వారు 3635 మంది. ఫెయిల్ అయిన వారు 2364 మంది. 5వ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలలో 60.59% ఉత్తీర్ణత సాధించినట్లు అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఏ భారతీదేవి తెలియజేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులను విసి రిజిస్టర్ హరిబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ కెవి ఎన్ రాజు, డాక్టర్ సోమశేఖర, సహాయకులు డాక్టర్ ఎన్ సురేష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు



**బందోబస్తు సమర్థవంతంగా నిర్వర్తించేందుకు పోలీసు అధికారులు, సిబ్బందికి బ్రీఫింగ్**

**బందోబస్తు నిర్వహించే సమయంలో విధులు పట్ల పోలీస్ సిబ్బంది అప్రమత్తతో ఉండాలి**

**జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 24)**

బుధవారం దోర్నాల మండలంలోని సొరంగాల నుంచి సాగర్ జలాశయానికి నీటిని తరలించే ఫీడర్ కెనాల్ శంకుస్థాపన కార్యక్రమం, మార్కాపురం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులతో బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వారికి కేటాయించిన స్థలాలకు నిర్దేశించిన సమయానికి విధులకు హాజరు కావాలని సూచించారు. హెలిప్యాడ్, సభ వేదిక, వీఐపీ రూట్ బందోబస్తు, గ్యాలరీలు, ముఖ్యంగా పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అవసరమైన చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సిబ్బంది తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బయట నుండి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. సభ ప్రాంగణంలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా



వస్తువులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎవరైనా తమ విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే ప్రజలు తమకు కేటాయించిన ప్రదేశాల్లోనే వాహనాలను నిలపాలని, అలాగే వెళ్లేటప్పుడు కూడా క్రమపద్ధతిలో వెళ్లాలని సూచించారు. అదే విధంగా పోలీసు శాఖ విధించిన నిబంధనలు, సూచనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి మార్కాపురం జిల్లా పర్యటనకు పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ బందోబస్తు నిమిత్తం 2 ఏఎస్పీలు, 9 మంది డిఎస్పీలు, 37 సీఐలు, 90 మంది ఎస్ఐలతో పాటు 1162 మంది హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, స్పెషల్ పార్టీ సిబ్బంది ఏఆర్ సిబ్బంది, సిబ్బందిని కేటాయించామని జిల్లా ఎస్పీ తెలిపారు.

**ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయిల్ రన్ నిర్వహించిన మార్కాపురం జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ**

జిల్లా ఎస్పీ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి హెలిప్యాడ్ నుండి సభా



వేదిక జరిగే ప్రాంతం వరకు నిర్వహించిన సియం కాన్వాయ్ ట్రయిల్ రన్‌ను పర్యవేక్షించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు తెలియచేశారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా స్పెషల్ పార్టీ, పోలీసు బృందాలు, పోలీసు జాగీలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట ఎన్ఎస్‌జి అడిషనల్ ఎస్పీ ఎస్‌వి రమణ, నెల్లూరు అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ వి సత్తిరాజు, డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు ఉన్నారు.

## క్విస్ కళాశాల ఉపాధ్యాయుడు హరిబాబుకి డాక్టరేట్ అభినందించిన యాజమాన్యం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)**

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ డిపార్ట్మెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేస్తున్న మారుటూరి హరిబాబు డాక్టరేట్ అందుకున్నారు. విట్ చెన్నై యూనివర్సిటీ నుంచి ఆయన పీహెచ్ డీ పూర్తి చేశారు. " పర్ఫార్మెన్స్ అనాలసిస్ ఆఫ్ ఇమేజ్ ఫ్యూజన్ యూజింగ్ జనరలైజ్డ్ ఫజ్జీ సెట్స్ అండ్ అడాప్టివ్ ఫ్యూజన్ స్ట్రాటజీస్ ఫర్ అనటామికల్ అండ్ ఫంక్షనల్ బ్రెయిన్ ఇమేజస్ " అనే టాపిక్ లో డాక్టర్ వెల్మతి జి పర్యవేక్షనలో రిసర్చ్ చేసి డాక్టరేట్ అందుకున్నారు. అనాటమికల్, ఫంక్షనల్ బ్రెయిన్ ఇమేజింగ్ పద్ధతులను సమన్వయం చేసి, మరింత స్పష్టమైన, సమాచారపూర్వకమైన బ్రెయిన్ ఇమేజ్ లను రూపొందించే మల్టీమోడల్ ఇమేజ్ ఫ్యూజన్ టెక్నాలజీని అభివృద్ధి చేయడం ఈ పరిశోధన ముఖ్య లక్ష్యం. వైద్య విభాగంలో శస్త్రచికిత్స, చికిత్స ప్రణాళిక తదితర అంశాల్లో ఈ పరిశోధన కీలకంగా మారనుంది. ఈ సందర్భంగా డాక్టర్ హరిబాబును క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వైవి హనుమంతరావు, క్విస్ కళాశాల సీఎస్ సీడీఈ డీన్ డాక్టర్ భార్గవ్ తదితరులు పాల్గొని హరిబాబుకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయండి

**జనసేన ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ పిలుపు**





**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఫిబ్రవరి 24)**

మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా ఏర్పాటు తర్వాత తొలిసారిగా బుధవారం మార్కాపురం విచ్చేస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, సీఎం పర్యటనను మరియు బహిరంగ సభను అత్యంత వైభవంగా జయప్రదం చేయాలని మార్కాపురం జనసేన పార్టీ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం తర్లుపాడు మండల కేంద్రంలోని మెయిన్ బజార్‌లో ఇమ్మడి కాశీనాథ్ విస్తృతంగా పర్యటించారు. ప్రతి దుకాణానికి వెళ్లి వ్యాపారులను, స్థానిక ప్రజలను స్వయంగా కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. రేపు బుధవారం మార్కాపురం సాయి బాలాజీ స్కూల్ సమీపంలో జరగబోయే భారీ బహిరంగ సభకు ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన కోరారు.

**పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం..**

ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మార్కాపురం జిల్లా కావాలన్నది ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల. జిల్లా హోదా వల్ల ఈ వెనుకబడిన ప్రాంతం పారిశ్రామికంగా, సామాజికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది. జిల్లాను ప్రకటించిన ముఖ్యమంత్రికి "థాంక్యూ సీఎం సార్" అని కృతజ్ఞతలు తెలపడం మన అందరి బాధ్యత. ఇది ఏ ఒక్క పార్టీకో సంబంధించిన విషయం కాదని, ప్రాంతీయ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ప్రజలందరూ ఏకతాటిపైకి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు ఈర్ల పెద్ద వెంకటయ్య, కొలగట్ల కాశీశ్వరరెడ్డి, వెన్నా రాజారామ్‌రెడ్డి, షేక్ ఖైరు, ఈర్ల పెద్ద కాసయ్య, షేక్ అఫ్రోజ్, షేక్ ఖాసీంవలి, వెలుగు పుల్లారావు, వెన్నా వెంకటరెడ్డి, కొండెబోయిన సునీల్, జాన్ బనియన్, గంజారపల్లి మహేష్, దొడ్డ సుబ్బారెడ్డి, పఠాన్ కరీముల్లా, గుంటు మోషే, చీకటి శివకాసి, బొబ్బిలి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు

**రిలే దీక్షలో సిఐటియు జిల్లాకార్యదర్శి వెంకటేశ్వర్లు హెచ్చరిక**



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 24)**

అంగన్‌వాడీల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంవహిస్తే రాబోయే కాలంలో రాష్ట్రప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. అంగన్వాడీలకు కనీసవేతనం 26వేలు పెంచాలని,హెల్పర్ల ప్రమోషన్ల విషయంలో రాజకీయ జోక్యం తగ్గించాలని, మే నెలలో వేసవి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ వర్కర్స్&హెల్పర్స్ యూనియన్ (సిఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉలవపాడు సిడిపిఓ కార్యాలయం వద్ద మంగళవారం నాడు, ప్రాజెక్టు పరిధిలోని హెల్పర్లు రిలేనిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుఏడు సంవత్సరముల నుండి పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచకుండా అంగన్వాడీలను ఇబ్బందులుపాలు చేస్తుందనివెంటనే అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయలేదని,మేము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేస్తామని కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యేలు, మంత్రులు శిబిరం దగ్గరకు వచ్చి వాగ్దానంచేశారని, కానీ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన అంగన్వాడీలపట్ల చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలను సామరస్య పూర్వకంగా, పరిష్కారం చేయాలని, లేకుంటే పెద్దఎత్తున ఆందోళన చేపట్టి వేతనాలు సాధించుకుంటామని హెచ్చరించారు. ఈ దీక్షలలో సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జివిబి కుమార్ పాల్గొని మాట్లాడారు.సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కొట్టే వెంకయ్య, ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షురాలు, చిరితోటి ఇందిరావతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం సుభాను ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి హెల్పర్స్ ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, బి వరలక్ష్మి, కే సుమ, అక్కిలగుంట మరియమ్మ, ఎండి రేష్మ, కే శోభారాణి, ఎం సుశీల, జె శ్రీవల్యా, వాయల అంజమ్మ, బి ప్రియాంక, బి థెరిస్సా, మధులత, రజిని, జి సంధ్య, కే అంజమ్మ, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రోత్సాహంతోనే సేవాభావం పెరుగుతుంది

**డీఎస్పీ రాజేంద్రప్రసాద్**





**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 24)**

మహాశివరాత్రి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించడంలో పోలీసులకు పూర్తి సహకారం అందించిన శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ అండ్ పీజీ (అటానమస్) కళాశాల క్యాడెట్స్‌ను మైదుకూరు డీఎస్పీ జి రాజేంద్రప్రసాద్ అభినందించారు. మంగళవారం పట్టణంలోని కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రోత్సాహం కల్పించినప్పుడే యువతలో సేవాభావం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం ఎన్‌సీసీ కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ విద్యార్థుల్లో సమాజ బాధ్యతను పెంపొందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ రూరల్ సీఐ యన్ కృష్ణయ్య, రూరల్ ఎస్ఐ యం రంగారావు, అర్బన్ ఎస్ఐ ఆర్‌వి కొండారెడ్డి, అట్లూరు ఎస్ఐ యం నాగకీర్తన, బి కోడూరు ఎస్ఐ సూర్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అలాగే విద్యాసంస్థల పరిపాలనాధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వినోద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ బాల ఓబులేసు, ఐటీఐ ప్రిన్సిపాల్ గంగరాజు, పారామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ షాహిన, కోఆర్డినేటర్ డా. అశోక్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ దేవి, రామసుధ, రాధ పరమేశ్వరి, అధ్యాపకులు మధు, రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం సందర్శించిన డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి సింగయ్య



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఫిబ్రవరి 24)**

మండలంలోని మున్నంవారిపాలెం గ్రామ గ్రామ సచివాలయంను డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి సింగయ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులతో సమవేశం ఏర్పాటు చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం సచివాలయం పరిధిలోని పింఛన్లు సేవల నాణ్యత, పింఛన్ లబ్ధిదారుల వద్ద ఉద్యోగుల పనితీరు, ఐవిఆర్ఎస్ కాల్స్ నందు సచివాలయ పనితీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పరిపాలనా అధికారి పూర్ణచంద్రరావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 24)

వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి ఉమ్మడి ప్రకాశం జిల్లాను సస్యశ్యామలం చేయడమే సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. తాము అధికారంలో వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లలో నిధుల కేటాయింపే వెలిగొండ ప్రాజెక్టుపై ప్రభుత్వ చిత్తశుద్ధిని నిదర్శనమని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాగా ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలిసారి మార్కాపురంలో పర్యటించనున్న నేపథ్యంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ జిల్లాలో పర్యటించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ 1996లో వెలిగొండ ప్రాజెక్టుకు చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంఖుస్థాపన జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. వెలిగొండ ప్రాజెక్టు కింద ఉండే ప్రతీ ఎకరాకు కూటమి ప్రభుత్వం నీరు ఇస్తుందని తెలిపారు. స్థానిక ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన



మాట ప్రకారంగా మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అలానే అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో కలిపామని చెప్పారు. గత ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసినట్లు ప్రకటించుకుందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి మోసపు వాగ్దానాలను ప్రకాశం జిల్లా ప్రజలు నమ్మలేదని, జగన్ రెడ్డిని, వైసీపీ పార్టీని ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. పోలవరం, వెలిగొండతో పాటు ఇతర ముఖ్య ప్రాజెక్టులను కూడా కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతోందని, ఇప్పటికే సూపర్ సిక్స్ హామీలను అమలు చేశామని తెలిపారు. గతంలో చెప్పినట్లుగానే ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ట్రూ అప్ నుంచి ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మండల టిడిపి అధ్యక్షులు రాచగల్ల సుబ్బారావు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 24)

మండల కేంద్రమైన ఉలవపాడు గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాగానం నందు మంగళవారం నెల్లూరు నారాయణ హాస్పిటల్ వారి ఉచిత కంటి వైద్య శిబిరమును ప్రారంభించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన ఉలవపాడులో నెల్లూరు నారాయణ హాస్పిటల్ వారు ఉలవపాడు గ్రామంలోనే కాకుండా నెల్లూరు ప్రకాశం జిల్లాలో అనేక గ్రామాలలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతోమంది పేదలకు ఉచిత వైద్య సేవలు అందించి ప్రాణదాతలుగా నిలుస్తున్నారని ఆయన కొనియాడారు మన గ్రామంలో కూడా ప్రజలు అధిక సంఖ్యలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని గ్రామ ప్రజలను ఆయన కోరారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ పిఆర్ఓ ఎస్ రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఉలవపాడు గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణం నందు నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 100 మంది కి పైగా గ్రామ ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారని, వారిలో సుమారు 20 మంది ఉచిత కంటి ఆపరేషన్‌కు ఎంపికయ్యారని, వారిని బుధవారం రోజు ఉదయం ఉలవపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నెల్లూరు నారాయణ హాస్పిటల్ వారి బస్సులో నారాయణ హాస్పిటల్‌కు తీసుకువెళ్లి వారికి అన్ని రకాల పరీక్షలు చేసి సుమారు రూ.20 వేలు ఖరీదు గల లెన్స్‌ను వారికి అమర్చి ఉచితంగా ఆపరేషన్ చేసి వారికి ఉచిత భోజనం ఏర్పాటు చేసి ఉచిత కంటి అద్దాలు అమర్చి వారిని మూడవ రోజు నెల్లూరు నారాయణ హాస్పిటల్ బస్ ద్వారా తిరిగి ఉలవపాడు గ్రామానికి చేర్చడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉలవపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన నెల్లూరు నారాయణ హాస్పిటల్ వారి ఉచిత కంటి వైద్య శిబిరమును విజయవంతం అయ్యేందుకు సహకరించిన ఉలవపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు గ్రామంలోని నాయకులకు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ఉలవపాడు, పరిసర గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. డాక్టర్‌ని కలవటానికి వచ్చేటప్పుడు ఆధార్ కార్డ్, మొబైల్ తీసుకుని రావాలని తెలిపారు.

# విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 24)

మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ ఉలవపాడు జివిఎస్‌ఎం ప్రభుత్వ హైస్కూల్ ను మంగళవారం సందర్శించారు. మార్చి 16న నిర్వహించే పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి, హ్యాండ్ వాష్ గురించి, క్లీన్ ఫుడ్ గురించి తెలిపారు. ఆరోగ్యం బాగాలేని విద్యార్థులకు మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ స్వాతి, ఏఎన్‌ఎం సరిత, లక్ష్మి, శోభ, ఆరోగ్య సిబ్బంది, స్కూల్ హెడ్ మాస్టర్ పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్‌ను కలిసిన కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 24)

మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పులి శ్రీనివాసులును జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కారించారు. అనంతరం కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధి పనులు పలు విషయాల పై చర్చించారు. జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి మున్సిపల్ అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారని ఛైర్మన్ తెలిపారు.

## జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 24)

బాపట్ల జిల్లాలో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూక్ష్మ, చిన్న, మధ్య, భారీ పరిశ్రమల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లో భాగంగా సింగిల్ డెస్క్ విధానంలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతుల కోసం అందిన 55 దరఖాస్తులను పరిశీలించి, సకాలంలో అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకం (పిఎంఇజిపి) 2025-26 కింద ఇప్పటివరకు 163 యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి, 815 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఇందుకు రూ.4.36 కోట్ల మార్జిన్ మనీ విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఎస్‌ఎంఈ ఎంట్రెపర్నర్‌షిప్ డెవలప్‌మెంట్ పాలసీ 2024-29 కింద 20 తయారీ పరిశ్రమలకు స్థిరపెట్టుబడి సబ్సిడీ, విద్యుత్ రాయితీ, సేల్స్ టాక్స్ రాయితీ మరియు పావలా వడ్డీ రాయితీల కింద రూ.1.60 కోట్ల రూపాయాల రాయితీలు మంజూరు చేయబడింది. ఆటోనగర్, చీరాల ప్రాంతంలో పరిశ్రమల పేరు, కార్యకలాప మార్పుకు దరఖాస్తు చేసుకున్న వారికి అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి వై రామకృష్ణ, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఎఫ్ఏపిఎస్ఐఏ ప్రతినిధి భక్తవత్సలం, ఎల్‌డిఎం శివకృష్ణ, నాబార్డు ఏజిఎం, ఆర్‌టిఏ పరంధామరెడ్డి, ఫ్యాక్టరీస్ విభాగం తరినాథరావు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి వృధా పై మున్సిపల్ కమిషనర్ ఆగ్రహం



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 24)

బద్వేల్ మున్సిపాలిటీలో నీటి వృథా ఘటనపై కమిషనర్ కఠిన చర్యలు తీసుకున్నారు. ప్రగతి నగర్‌లో పైపులు పగిలి నీరు వృథా అవుతుండటంతో కమిషనర్ నరసింహారెడ్డి క్షేత్రస్థాయిలో మంగళవారం పరిశీలించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వాటర్ సప్లై ఏఈ ఇన్‌చార్జ్, వార్డ్ సదుపాయాల కార్యదర్శి, వాటర్ సూపర్‌వైజర్, వాటర్ బాయ్‌లకు ఒక్కరోజు జీతం కోత విధించారు. కమిషనర్ మాట్లాడుతూ, ప్రజలకు అందాల్సిన తాగునీరు రోడ్లపై వృథా కావడం సహించరానిదని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ యంత్రాంగం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలన్నారు.

## హాకీ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ నిరంజన్‌రెడ్డికి క్షీరాభిషేకం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)

హాకీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి 50 సంవత్సరాల పాటు ఎనలేని కృషిచేసిన హాకీ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఎం నిరంజన్ రెడ్డి సేవలను గుర్తు చేసుకుంటూ మంగళవారం స్థానిక మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్షీరాభిషేకం నిర్వహించామని ప్రకాశం జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి ఏ సుందరరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాకీ ఆంధ్రప్రదేశ్ కి ఎనలేని కృషిచేసిన మరియు హాకీ క్రీడాకారుల జీవితాలలో వెలుగు నింపిన నిస్వార్ధ హాకీ సేవకులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొడుగు కాలేశా, ఆకుల బ్రహ్మయ్య, అసోసియేషన్ సభ్యులు చంద్రశేఖర్, రవి, హాకీ క్లబ్ మైనంపాడు, హాకీ క్లబ్ గోనుగుంట, హాకీ క్లబ్ ఒంగోలు సభ్యులు, క్రీడాకారులు, పీడీలు పాల్గొన్నారని హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ తిరుమలశెట్టి రవికుమార్ తెలిపారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన

ఏపీవో ఎస్కే అబ్దుల్లా, టిఏ చెన్నయ్య






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 24)

ఉలవపాడు గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న వివిధ ఉపాధి హామీ పనులను మంగళవారం ఏపీవో అబ్దుల్లా, టిఏ చెన్నయ్య క్షేత్ర స్థాయిలో పనులు పరిశీలించి మస్టర్ వెరిఫికేషన్ చేసి ఉపాధి శ్రామికులకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలి లేనిచో మీ జాబ్ కార్డు రద్దు అవుతుందని తెలియపరిచారు. మార్చి నుండి ఈ కేవైసీ చేయించుకున్న వాళ్లకు మాత్రమే ఉపాధి హామీ పథకం నందు పని కల్పించడం జరుగుతుందని ఉపాధి శ్రామికులకు తెలియజేశారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు నాలుగు గంటలు తప్పనిసరిగా పనిచేయాలని, అదే విధంగా ఒకరికి బదులు మరొకరు పనికి వస్తే హాజరు వేయడం జరగదని, పనికిరాని కూలీలకు మస్టర్ వేస్తే ఫీల్డ్ అసిస్టెంట్, మేటీలపై ఒక చర్యలు తీసుకోపడతాయని తెలియజేశారు. అదే విధంగా ఉపాధి హామీ కూలీలకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఎస్కె అబ్దుల్లా, టీఏ చెన్నయ్య, మెట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

యాగంటి మల్లికార్జునరావు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 24)

నిబంధనలకు విరుద్ధంగా 22ఏ పరిధిలో చేర్చిన భూముల విడుదలకు కూటమి ప్రభుత్వం తీసుకున్నా నిర్ణయం ద్వారా రాష్ట్ర ప్రజలందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని యాగంటి మల్లికార్జునరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకం, 22ఏ బాధితులకు ఎంతగానో సంతోషకరమైన విషయమని వెల్లడించారు. ఎన్నో సంవత్సరాల నుండి పేద, మధ్య తరగతి ప్రజల యొక్క ఇళ్ల స్థలాలు మరియు పంట భూములు 22ఏ కింద ఉండిపోయాయి అని 2019 వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి నాయకుల మీద కక్ష సాధింపులో భాగంగా వారికున్న భూములను కూడా 22ఏ కింద చేర్చిన ఘనత వైసిపి పార్టీది అని వెల్లడించారు.అలాగే వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ పక్కన హెలిప్యాడ్ నిర్మాణానికి రైతు భూమి ఇవ్వనందున అధికార అహంకారంతో ఆ రైతు భూమిని 22ఏ కింద చేర్చి హెలిపాడ్ నిర్మించి వాడుకున్న ఘనత వైసిపి పార్టీది వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ది కాదా అని వైసిపి పార్టీని ప్రశ్నించారు. ఇలాంటివి రాష్ట్రంలో వైసీపీ నాయకులు వారికి ఇష్టం లేని వ్యక్తుల వ్యవసాయ భూములను, ఇళ్ల స్థలాలను, కూటమి నాయకుల భూములు కక్ష సాధింపులో భాగంగా 22ఏ చేర్చి రాష్ట్ర ప్రజలని ఇబ్బంది పెట్టి మానసిక వేదనకు గురిచేసింది గత వైసిపి పార్టీ అని వెల్లడించారు. కూటమి పార్టీ లు అధికారంలోకి వచ్చినా తరవాత గత వైసిపి ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా 22ఏ కింద చేర్చిన భూములను విముక్తి కలిగించాలని నిర్ణయం తీసుకోవడం ద్వారా రాష్ట్ర ప్రజలందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు. ఈ విధంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమానికి మరియు రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గం చూపిస్తుందని రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందని కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు. ఇప్పటివరకు 22ఏ కింద పడ్డ ప్రైవేట్ భూముల యజమానులు కూడా రెవెన్యూ ఆఫీసులు చుట్టూ తిరిగినా కూడా 22ఏ నుండి వారి భూముల, ఇళ్ల స్థలాలు తొలగించనందున ఎన్నో ఇబ్బందులు పడ్డారని అలాగే వారి స్థలాలలో ఇల్లు కట్టుకోవడానికి బ్యాంకు లోన్లు మరియు పంట రుణాలకు పొందే అవకాశం లేకుండా ఉన్నారని వాటన్నిటినీ కూటమి ప్రభుత్వం 22ఏ నుండి తొలగించి రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం చేసిందని ఆనందం వ్యక్తం చేశారు. 22ఏ భూములను నిబంధనలు ప్రకారం తొలగించే అధికారం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ఆర్డీవో అధికారికి ఇవ్వడం రాష్ట్ర ప్రజలందరికీ చాలా సౌకర్యమైన నిర్ణయం అని యాగంటి మల్లికార్జున రావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నిత్యం రెవిన్యూ సమస్యలతో రెవిన్యూ ఆఫీసుకు వచ్చే ప్రజల సమస్యలను నిబంధనల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టకుండా ప్రజల సమస్యలను పరిష్కరించి కూటమి ప్రభుత్వానికి సహకరించాలి అని రెవిన్యూ అధికారులను కోరారు. అలాగే ప్రభుత్వం 22ఏ నిబంధనను సడలించిన దృష్ట్యా రెవిన్యూ అధికారులు కూడా మానవత దృక్పథంతో 22ఏ బాధితులను ఇచ్చిన పిటిషన్లను సడలించిన నూతన నిబంధనను ప్రకారం వెంటనే పరిష్కరించి కూటమి ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని రాష్ట్ర ప్రజలందరికీ ఉపయోగపడేలా చేసి రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పొందాలని రాష్ట్ర రెవిన్యూ అధికారులను యాగంటి కోరారు.

# ఘనంగా నాగార్జున డిగ్రీ కాలేజీ వార్షికోత్సవ వేడుకలు











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)

ఒంగోలులోని శ్రీ నాగార్జున డిగ్రీ కాలేజీ 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఒంగోలులోని ఏ 1 ఫంక్షన్ హాలులో జరిగిన వేడుకల్లో శ్రీ నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ వి రామ్ ప్రసాద్ పాల్గొని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. 148 మంది విద్యార్థులతో తాము డిగ్రీ కాలేజీ స్థాపించగా, అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం 2400 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం వల్ల తమ వద్ద చదువుకునే విద్యార్థుల్లో ఎక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. సెమిస్టర్ ఫలితాల్లో కూడా తమ కాలేజీ ముందు ఉంటున్న విషయాన్ని ప్రస్తావించారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ వసంతలక్ష్మీ పాల్గొన్నారు. తాజాగా ప్రకటించిన సెమిస్టర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేశారు. వివిధ రకాల పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు కప్పులు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.







## ఆల్ ఇండియా జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాలలో రాణించిన శ్రీ ప్రతిభ విద్యార్థులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)

మంగళవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ 2026 పేపర్ 2 పరీక్షల ఫలితాలలో శ్రీ ప్రతిభ విద్యార్థులు రాణించారు. యేరువ వెంకట అమర్నాథ్‌రెడ్డి (260310446993) 98.5 పర్సంటైల్, కుమ్మర వెంకట కళ్యాణ్‌రామ్ (260310441030) 97.72 అత్యధిక పర్సంటైల్ సాధించారని శ్రీ ప్రతిభ విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సిఈఓ నల్లూరి జయప్రకాశ్ నారాయణ్, విద్యార్థినీ విద్యార్థులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కూటమి ప్రభుత్వ కుచ్చుటోపీ




### బడ్జెట్‌లో రెండేళ్లుగా రూపాయి సబ్సిడీ రుణమివ్వక
### ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పంగనామాలు
### ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్లు
### ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇవ్వని దళిత దగాకోరు
### ప్రభుత్వం దళిత నేత నీలం నాగేంద్రరావు ధ్వజం

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 24)**

ముచ్చటగా మూడోసారి 3.32 లక్షల కోట్ల అంచనాతో బడాయి బడ్జెట్ ప్రవేశపెట్టినదని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ధ్వజమెత్తారు. కనిగిరిలో దళిత విద్యార్థినిని కాలేజీ నుండి నెట్టివేసి హత్యాయత్నం చేసిన ఘటనలో కేసు నమోదుపై కనిగిరి వచ్చిన నీలం నాగేంద్రరావు హర్షిత హాస్పటల్లో దళిత విద్యార్థినిని జాహ్నవిని పరామర్శించారు. తదనంతరం కనిగిరి సీఐ యు శ్రీనివాస్‌ను కలిసి కేసు నమోదు పై బాలిక ఆరోగ్య పరిస్థితిపై చర్చించారు తరువాత కనిగిరి ఎమ్మార్వో కార్యాలయం వద్ద విలేకరులతో దళిత సంక్షేమం చంద్రబాబు పాలన పై మాట్లాడారు. ప్రతి ఏటా బడ్జెట్ కేటాయింపులు పెంచుకుంటూ పోతున్నారే తప్ప ఆ బడ్జెట్లో భాగస్వాములైన ఎస్సీ ఎస్టీ బీసీలకు మాత్రం కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించుగా పంగనామాలు పెడుతుందన్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన దళితుల 27 సంక్షేమ పథకాలని అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం గత రెండేళ్లలో ఎస్సీ ఎస్టి బిసి కార్పొరేషన్ కు 2023-24 ఆర్థిక సంవత్సరం ఆయా కార్పొరేషన్ల ద్వారా రుణాల నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు. మరలా 24-25 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ కు 341 కోట్ల రూపాయలు కేటాయించి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదన్నారు. బిసి కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేసి గత సంవత్సరం మహాత్మ పూలే జయంతి రోజు రుణమేల నిర్వహించి మంత్రులు ఎమ్మెల్యేలతో బాధితులకు యూనిట్లు ఇస్తున్నట్లు ఫోటోలు దిగారే కానీ రాష్ట్రంలో ఒక్క యూనిట్ కూడా గ్రౌండ్లట్ చేయలేదన్నారు. 25-26 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ కు రుణాల లబ్ధిదారుల వయసును 50 ఏళ్లుగా నిర్ణయించి బిసి, కాపు ఈడబ్ల్యూఎస్ కులాల లబ్ధిదారులకు మాత్రం 60 సంవత్సరాలుగా నిర్ణయించి ఆ రుణాలు కూడా ఆన్లైన్ ఆపేసారన్నారు. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ 11,118 లక్షల 840 బడ్జెట్ కేటాయిస్తున్నట్టు ప్రకటించి దళితుల్ని మూడవసారి దగా చేయడమేనన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రెండేళ్ల నుండి కులాంతర వివాహ నిధులు కూడా విడుదల చేయకుండా సంక్షేమానికి తోట్లు పొడిచాడు అన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీలకు 50 ఏళ్లకే వృద్ధాప్య పెన్షన్ ఇస్తామని ఓట్లు వేయించుకున్న కోటలు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయకుండా కొన్ని బీసీ కులాలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తూ భూములు లేని ఎస్సీ ఎస్టీలకు మాత్రం భూములు ఇవ్వకుండా చాప చుట్టిందన్నారు. అలాగే చంద్రన్న బీమా పేరుతో సహజ మరణానికి 5 లక్షలు ప్రమాద మరణానికి 10 లక్షల ప్రకటించిన కూటం ప్రభుత్వం గత రెండేళ్లలో 300 కోట్లు కేటాయించేరే గాని ఒక్కరికి చంద్రన్న బీమా అమలు చేయలేదన్నారు. పార్టీ తహితంగా పేద ప్రజలందరికీ ప్రమాద బీమా అమలు చేయవలసిన ప్రభుత్వం ప్రమాద బీమా పోర్టల్ ను అడ్రస్ లేకుండా చేసిందన్నారు. 19-59 ఏళ్లు ఉన్న మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేలు ఇస్తామని గత రెండేళ్లలో ఎగనామం పెట్టాడన్నారు. పట్టణ ప్రాంతాలలో అధిక సంఖ్యలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని ఎన్నికల హామీ ఎటు పోయిందో తెలియదన్నారు. ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి అభివృద్ధికి కేటాయించాల్సిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయింపులు ఖర్చులు పంచ పాండవులు-మంచం కోళ్ళ కథలా మారిపోయింది అన్నారు. అమరావతి నిర్మాణానికి పోలవరం ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకులు కేంద్ర ప్రభుత్వం వద్ద పోటీలు పడి లక్షల కోట్లు తెస్తున్న చంద్రబాబు ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్ఎస్ఎఫ్‌డిసి, ఎన్బిసి, ఎఫ్టిసి లాంటి పథకాలకు నిధులు లేకుండా మనువాదంతో ఆర్థిక అణిచివేత కొనసాగిస్తుందన్నారు. జాబ్ క్యాలెండర్, బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగులను కూటమి ప్రభుత్వం నయవంచిన చేస్తుందన్నారు. విదేశీ కంపెనీలకు 99 రూపాయలకే ఎకరం భూమి లీజుకిస్తున్న కూటమి ప్రభుత్వం 79 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో దళితులకు స్మశాన భూములు కూడా కేటాయించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్ ను కూడా హత్య అత్యాచార బాధితులకు కూడా కూటమి ప్రభుత్వం తమ వంతు వాటా విడుదల చేయడం లేదన్నారు. సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి రాష్ట్ర బడ్జెట్లో దళితుల వాటా కేటాయింపు ఖర్చులపై దళిత సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని ఈ సంవత్సరం అయినా ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లకు సబ్సిడీ రుణాలు అయినా విడుదల చేయించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య కార్యదర్శి కాకుమాను రవి, పట్రా బంగారం, కె శాంతరాజు, గోన దానయ్య, పెరికల వెంకటేశ్వర్లు, దమ్ము కేశవులు, కొటికల బాదుల్లా, కోడలి దశరథ, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సభను విజయవంతం చేద్దాం
## గుర్రపుశాల టిడిపి నాయకుల విస్తృత ప్రచారం



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఫిబ్రవరి 24)**

మార్కాపురం పట్టణం నందు బుధవారం స్థానిక సాయి బాలాజీ స్కూల్ ఎదురుగా నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు భారీగా తరలిరావాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల గ్రామంలో గడప గడప ప్రచార కార్యక్రమం టిడిపి నాయకులు నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ సభ ప్రాముఖ్యతను వివరించారు. త్వరలోనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి పశ్చిమ ప్రాంత ప్రజల కల సహకారం చేసిన సీఎం చంద్రబాబుకు, నూతన మార్కాపురం జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాక చారిత్రాత్మకమని, జిల్లా అభివృద్ధి దిశగా ఇది కీలక ఘట్టమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ సభను ఘనంగా విజయవంతం చేయాలని కోరారు. అలాగే మన గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని టీడీపీ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోక శివయ్య, పిట్టమల్ల బొర్రయ్య, ఎస్సీ సెల్ నాయకులు మామిళ్ళ యేసయ్య, దారా నాగేశ్వరరావు, మాజీ గ్రామ ప్రధాన కార్యదర్శి సింగారపు చెన్నయ్య, మండ్ల రామాంజనేయులు, సింగారపు ఆంజనేయులు, సింగారపు వీరయ్య, ముండ్ల దయాకర్, గ్రామ పెద్దలు వడ్లమూడి కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాఘవను పరామర్శించిన ఎమ్మెల్యే ముత్తుముల

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఫిబ్రవరి 24)**

పట్టణంలోని నల్లబండ బజారుకు చెందిన బొర్రా రాఘవేంద్ర స్వల్ప అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి వారి నివాసం వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాఘవేంద్ర త్వరగా కోలుకుని మళ్లీ ఆఫీస్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.





# తౌషిక్ కేసులో ఆలస్యం ఎందుకు?
### న్యాయం కోసం మానవ హక్కుల కమిషన్ వరకూ పోరాటం
### జెసి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించిన అబ్దుల్ గఫార్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 24)**

కనిగిరికి చెందిన సయ్యద్ అలీ కుమారుడు తౌషిక్ సింగరాయకొండ మండలం మూలగుంటపాడు లోని శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌లో ఆరో తరగతి చదువుతూ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటనపై దర్యాప్తు వేగవంతం చేయాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్, న్యాయవాది అబ్దుల్ గఫార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మార్కాపురం ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావును మంగళవారం మార్కాపురంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఘటనకు పది రోజులు గడిచినా కేసు విచారణలో ఎలాంటి పురోగతి కనిపించకపోవడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "11 ఏళ్ల బాలుడు కోచింగ్ సెంటర్‌లో అనుమానాస్పదంగా మృతి చెందడం చాలా విషాదకరం. తౌషిక్ తల్లిదండ్రులు ఇది హత్యేనని, తమ వద్ద సరిపడా ఆధారాలు ఉన్నాయని వాపోతున్నప్పటికీ విచారణలో ఆలస్యం చేయడం సమంజసం కాదు" అని అబ్దుల్ గఫార్ పేర్కొన్నారు. జెసి శ్రీనివాసరావు స్పందిస్తూ కేసును ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు తీసుకునేలా ప్రత్యేక నివేదిక పంపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రకాశం జిల్లా పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేపట్టి నిజానిజాలు వెలికితీయాలని, లేనిపక్షంలో తౌషిక్ కేసును మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసి కుటుంబానికి న్యాయం జరిగే వరకు రాజకీయాలకు అతీతంగా పోరాటం కొనసాగిస్తామని అబ్దుల్ గఫార్ స్పష్టం చేశారు. తౌషిక్ కుటుంబానికి న్యాయం చేయాలని స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.



# వైభవంగా బాలాంజనేయ స్వామికి ఆకు పూజ, అభిషేకం

(షణ్ముఖ వెలుగు, గోపవరం, ఫిబ్రవరి 24)

బద్వేల్ మున్సిపాలిటీ పరిధి పోరుమామిళ్ల రోడ్డు బసవి వీధిలో వెలిసిన శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ పూజారి ఆధ్వర్యంలో తెల్లవారుజామున వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో అభిషేకం, సింధూరం, అర్చన, ఆకు పూజతో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాకుళం వెంకటసుబ్బయ్య తో పాటు పలువురు తెలిపారు. మంగళవారం స్వామి వారి ప్రత్యేక ఉభయ దాతలుగా వాకల శేషమ్మ కుటుంబ సభ్యుల సహకారంతో స్వామివారికి సింధూరం అర్చన, ఆకు పూజతో పాటు వివిధ రకాల ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఉభయ దాతలకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు.



# నగరంలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)

ఒంగోలు నగరంలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతూ 48వ డివిజన్ దిబ్బల రోడ్డులో ఐద్వా ఆధ్వర్యంలో దోమతెరలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి మాట్లాడుతూ దోమలు పగలు, రాత్రి విపరీతంగా కుడుతున్నాయి. డివిజన్లో కాలువల శుభ్రం చేయకపోవడం, ఫాగింగ్ చేయకపోవడం, పోతురాజు కాలవ ఆధునికరణ పనులు చేయకపోవడం వలన దోమలు విపరీతంగా వస్తున్నాయి. వీటి నివారణకు నిధులు కేటాయించి నిరంతరం ఫాగింగ్ చేయడం పోతురాజు కాలువ ఆధునికరణ చేపట్టడం మున్సిపల్ కార్మికుల సంఖ్య పెంచి కాలువలను ప్రతి రోజు శుభ్రం చేయడం వలన నివారణ చర్యలు చేయవచ్చును. సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ నగరంలో దోమలు పెద్ద సమస్యగా ఉంది. కానీ మున్సిపల్ పాలకవర్గం అధికారులు వీటిని పట్టించుకోవడం లేదు. ఒంగోలు సెంటర్లో రంగులు వేయటం అలంకరణ చేయడం చేస్తున్నారు తప్ప దోమల పై దృష్టి పెట్టి వాటి నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు బి రంగమ్మ, జి కళ్యాణి, వై ఆంజనీ దేవి, కే రాజేశ్వరి, ఎస్ ఇంద్జ్యోతి, జి నాగమ్మ, మల్లేశ్వరి, సిఐటియు నాయకులు జి బీష్మాచారి, పి విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# బాల్యవాహాల పై అవగాహన

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 24)

మండలంలోని ముప్పాళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంగనవాడి సూపర్వైజర్ రిజ్వాన ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్యవాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాల్యవాహాలు చట్టరీత్యా నేరమని దీనివల్ల కలిగే చెడు ప్రభావాలను ఆమె విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు గుడ్డు టచ్ బ్యాడ్ టచ్ పై తగు సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆదాము, అంగనవాడి కార్యకర్తలు గోవర్ధనమ్మ, కే పద్మ, ఏ పద్మ, ఎంఎస్కె శాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వీఆర్వో మల్లికార్జున మృతి


(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఫిబ్రవరి 24)

మండలంలోని నాగేండ్ల ముడుపు గ్రామ రెవెన్యూ అధికారి భీమనబోయిన మల్లికార్జున రావు గుండెపోటుతో ఆదివారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందారు. ఆదివారం హైదరాబాద్ నగరంలోని వనస్థలిపురం ఏరియాలో తన మేనమామ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాత్రి తన స్వగ్రామం తర్లుపాడుకి తిరుగు ప్రయాణ సమయంలో అకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. దీంతో మల్లికార్జున ను అక్కడే ఉన్న ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా అంత్యక్రియలు నిమిత్తం తర్లుపాడు లోని తన స్వగృహానికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న తర్లుపాడు తహసిల్దార్ కేకే కిషోర్ కుమార్, పలువురు విఆర్వోలు, కార్యాలయ సిబ్బంది వీఆర్వో మల్లికార్జున మృతదేహానికినివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతుడు మల్లికార్జున కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న వయసులో మృతి చెందిన మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు శోకసముద్రంలో మునిగిపోవడంతో, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, ఫిబ్రవరి 24)

బాపట్ల జిల్లా ఇంకోల్లు సమగ్ర స్త్రీ, శిశు సంక్షేమ కార్యాలయంలో పరిధిలోని ఇంకొల్లు మండలంలో దుద్దుకురు 1, దుద్దుకురు 3, ఇడుపాలపాడు 7, నాగండ్ల 1, చినగంజాం మండలం జీడిచెట్లపాలెం, కారంచేడు మండలం అదిపూడి 2, అంగన్వాడీ కేంద్రంల్లో ఖాళీగా వున్న అంగన్వాడీ అయా పోస్టలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఇంకొల్లు సీడీపీవో సులోచన తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. మార్చి 5వ తేదీ సాయంత్రం గంటలలోగా ఇంకొల్లు ఐసీడీఎస్ కార్యాలయానికి దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. ఇతర వివరాల కోసం ఇంకొల్లు ఐసీడీఎస్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని సూచించారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎంపిటిసి సంఘం అధ్యక్షులు ఆకుపాటి

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 24)

మద్దిపాడు మాజీ ఎంపీపీ అప్పల కుమారస్వామి తనయుడు అశోక్ కుమార్ వివాహం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరుడు అశోక్ కుమార్ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గద్దె శేషు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంను కలిసిన ఎమ్మెల్యే దామచర్ల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)

అమరావతి సచివాలయం నందు మంగళవారం మధ్యాహ్నం ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్రావు మర్యాదక పూర్వంగా కలిశారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల పై ఆయనతో జనార్దన్ చర్చించి ప్రతిపాదనలు అందజేసారు.








On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com